
సాక్షి 24|7
వికారాబాద్
సోమవారం 21-8-2017



జిల్లాలో పెరుగుతున్న బాల్య వివాహాలు

- 16 నెలల్లో 386 పెళ్లిళ్లకు ఏర్పాట్లు
- బాధ్యత పూర్తి చేసుకోవాలని చూస్తున్న తల్లిదండ్రులు
- చైల్డ్‌లైన్ ఆపిన వివాహాలు 264
- పేదరికం, నిరక్షరాస్యతే కారణాలు
- బాలికల వివాహం చేయాలనుకున్న తల్లిదండ్రుల శాతం 96.09

చిన్నారి పెళ్లికూతుళ్లు

సమాజం ఆధునికీకరణ వైపు పరుగులు పెడుతోంది.. ఎన్నో రంగాల్లో మైలురాళ్లను అందుకుంటుంది. అయినా.. నేటికీ గ్రామాల్లో బాల్య వివాహాలు జరుగుతూనే ఉన్నాయి. వీటి నిరోధానికి ప్రభుత్వాలు కఠిన చట్టాలు తీసుకొచ్చినా క్షేత్రస్థాయిలో ఆశించినస్థాయిలో ఫలితాలు రావడం లేదు. అభంశుభం తెలియని బాలికలకు తల్లిదండ్రులు వివాహాలు చేసి తమ గుండెల మీది బరువు దిగిపోయిందని భావిస్తున్నారు. పుస్తకాలు చేతపట్టుకొని స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన వయసులో మాంగల్యధారణ చేయించి సంసారం అనే బాధ్యతను అమ్మాయిల నెత్తిన రుద్దుతున్నారు. 96.09 శాతం బాలికల తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. అధికారులకు తెలిస్తేనో.. ఎవరైనా చైల్డ్‌లైన్ నంబర్ 1098కు కాల్ చేసి విషయం చెబితే సంస్థ ప్రతినిధులు, పోలీసులు వచ్చి బాల్య వివాహాలకు బ్రేక్ వేస్తున్నారు. లేదంటే బాలికలను 'మూడు ముళ్ల' కంపలోకి నెట్టివేతకు గురవుతున్నారు. ఆడీపాడే వయసులో అమ్మాయిలు అత్తారింట్లో సేవలు చేయాల్సి వస్తోంది. పేదరికం, నిరక్షరాస్యతే బాల్య వివాహాలకు ప్రధాన కారణం అని సర్వేలు వెల్లడిస్తున్నాయి. సాధ్యమైనంత మేర చైల్డ్‌లైన్ బాల్య వివాహాలను నిలిపివేసేందుకు యత్నిస్తోంది.

–సాక్షి, వికారాబాద్

2016 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకు జిల్లాలో బాల్య వివాహాల ఏర్పాట్లు

పెళ్లిళ్లు	వయసు	శాతం
1	11 ఏళ్లు	0.36
2	12	0.71
14	13	4.98
50	14	17.79
70	15	24.91
66	16	23.49
44	17	15.66
34	18	12.10

2 లో

ముగిసిన లగోరీ పోటీలు



బాలికల విభాగంలో మొదటిస్థానం సాధించిన తమిళనాడు జట్టు

వికారాబాద్ పట్టణంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో రెండు రోజులుగా జరిగిన 5వ జాతీయ లగోరీ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ముగిశాయి. బాలుర చాంపియన్‌షిప్‌ను తెలంగాణ జట్టు, బాలికల చాంపియన్‌షిప్‌ను తమిళనాడు సొంతం చేసుకున్నాయి. పోటీల్లో 11 రాష్ట్రాలకు చెందిన 264 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో తెలంగాణ, మహారాష్ట్ర జట్లు తలపడగా తెలంగాణ జట్టు విజయం సాధించింది. మహారాష్ట్ర ద్వితీయ స్థానం లో నిలిచింది. తమిళనాడు జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. - అనంతగిరి(వికారాబాద్)

వివరాలు 16లో ▶

తెరపైకి డిటెన్షన్

❖ పాసైతేనే పైతరగతికి ❖ 5, 8 తరగతులకు బోర్డు పరీక్షలు

వివరాలు 10లో ▶



ఉత్తిపోతలే!

జిల్లాలోని ఎత్తిపోతల పథకాలకు గ్రహణం పట్టుకుంది. కొన్నేళ్లుగా ఆదరణ, మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా మారాయి. కాగ్నా నదీ పరీవాహక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నాటి నుంచి కొన్నేళ్ల పాటు సుమారు 2000 ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందింది. అయితే పథకాలను పర్యవేక్షించాల్సిన అధికారులు అందుబాటులో లేకపోవడంతో అవి శిథిలావస్థకు చేరి ఆయకట్టంతా బీడుగా మారింది. రైతుల విజ్ఞప్తుల మేరకు నవాంద్గి పథకానికి రూ.1.29 కోట్లు, ఇందర్‌చెడ్‌కు రూ. 33 లక్షలు మంజూరు చేసినా.. అధికార పార్టీ నాయకుల అభిప్రాయ బేధాల వల్ల పనులు కాస్త అర్ధంతరంగా ఆగిపోయాయి. పథకాలను బాగు చేసి సాగునీరు అందించాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

- జిల్లాలో నాలుగు ఎత్తిపోతల పథకాలు
- ఏళ్ల తరబడి పట్టించుకోని అధికారులు
- బీడుగా రెండు వేల ఎకరాల ఆయకట్టు
- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న టీఎస్ ఐడీసీ
- ఆందోళనలో ఆయకట్టు రైతులు

తాండూరు: జిల్లాలోని ధారూరు మండలం దోర్నాల, బషీరాబాద్ మండల పరిధిలోని నవాంద్గి, ఇందర్‌చెడ్, జీవన్గి గ్రామాల్లో ఎత్తిపోతల పథకాలున్నాయి. ఆయా గ్రామాల శివారులో ఉన్న కాగ్నానది ఒడ్డున రైతులకు సాగు నీటిని అందించేందుకు 2 వేల ఎకరాల ఆయకట్టుతో పథకాలను ఏర్పాటు చేశారు. స్థాపించిన నాటి నుంచి కొన్నేళ్ల పాటు ఆయకట్టు కింద సాగు నీటిని అందించాయి. అయితే అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఒక్కొక్కటిగా మరమ్మతులకు గురై ఆయకట్టంతా బీడుగా మారింది. తెలంగాణ ఏర్పడ్డాక నవాంద్గి ఎత్తిపోతల పథకం అభివృద్ధి చేసేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం రూ.1.29 కోట్లు, ఇందర్‌చెడ్ ఎత్తిపోతలకు రూ. 33 లక్షల నిధులను మంజూరు చేసింది. దీంతో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి మహేందర్‌రెడ్డి ఈ ఏడాది మే 7న రెండు ఎత్తిపోతల పథకాలకు శంకుస్థాపన చేశారు. ఇప్పటి వరకు పనులను ప్రారంభం కాలేదు. జిల్లాలో ఉన్న దోర్నాల, జీవన్గి ఎత్తిపోతలకు ఒక్క పైసా విదిల్చలేదు.

నవాంద్గి ఏలినాటి శని!

బషీరాబాద్ పరిధిలోని నవాంద్గి కాగ్నానది ఒడ్డున సుమారు 40 ఏళ్ల క్రితం రైతులకు సాగునీటిని అందించాలనే ఉద్దేశంతో అప్పటి ప్రభుత్వం ఎత్తిపోతల పథకం ఏర్పాటు

మిగతా 2వ పేజీలో ▶

కోట్‌పల్లికి పర్యాటక కళ



బోటింగ్‌కు సిద్ధమవుతున్న మహిళ

వివరాలు 16లో ▶

నర్సింగ్‌పై నజరేది!

మినీ FOCUS

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు.

వివరాలు 9లో ▶

ఉత్తిపోతలే!

▶ మొదటి పేజీ తరువాయి

చేశారు. ఎత్తిపోతల పథకం కింద 550 ఆయకట్టు భూములను గుర్తించారు. నీటి పారుదల శాఖ ఆదీనంలో కొనసాగిన ఈ పథకం దాదాపు 25 ఏళ్ల పాటు రైతులకు సాగునీటిని అందించింది. తర్వాత నీటి పారుదల శాఖ నుంచి ఎత్తిపోతల పథకాన్ని తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల సంస్థకు అప్పగించారు. అయితే కాగ్నానదిలో వరద ప్రవాహ స్వరూపం మారి ఎత్తిపోతల పథకం ఉన్న ఒడ్డు నుంచి కాకుండా మరో వైపు నుంచి నదిలో వరద నీరు ప్రవహిస్తున్నాయి. అంతే కాకుండా ఎత్తిపోతల పథకం పూర్తిగా మరమ్మతులకు గురైంది. దీంతో స్థానిక ఎమ్మెల్యే, మంత్రి మహేందర్‌రెడ్డితో పాటు ఉన్నతాధికారులకు ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నారు. దీంతో మంత్రి మహేందర్‌రెడ్డి చొరవ చూపడంతో నవాంధ్గి రూ.1.29 కోట్లను గతేడాది జనవరిలో మంజూరు చేసింది. అయితే మంత్రి మహేందర్‌రెడ్డి ఈ ఏడాది మే నెలలో నవాంధ్గి ఎత్తిపోతల పథకం అభివృద్ధి పనులను శంశుస్థాపన చేశారు. కాగా.. శంకుస్థాపన చేసి మూడు నెలలు దాటినా నేటికీ కాంట్రాక్టర్ పనులను ప్రారంభించకపోవడం గమనార్హం.

అసంపూర్తిగా ఇందర్‌చెడ్..

బషీరాబాద్ మండలం ఇందర్‌చెడ్ గ్రామంలో రాష్ట్ర నీటి పారుదల సంస్థ ఆదీనంలో రూ.33 లక్షలతో మార్చి నెలలో పనులు ప్రారంభించారు. అయితే.. స్థానిక నేతల మధ్య విభేదాలు తలెత్తడంతో పనులను అర్ధంతరంగా నిలిపేశారు. ఇందర్‌చెడ్ ఎత్తిపోతల పథకానికి వైఎస్సార్ హయాంలో రూ.40 లక్షల వరకు నిధులను కేటాయించి అభివృద్ధి చేశారు. అయితే ఐడీసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఎత్తిపోతల పథకం అందుబాటులోకి రాలేదు.

ప్రచారానికే జీవన్గి..

బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామంలో ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకం నిర్మించిన నాటి నుంచి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సుమారు 550 ఎకరాల ఆయకట్టుతో ప్రారంభించిన ఈ పథకం.. కేవలం 300 ఎకరాలకు మాత్రమే సాగునీరందించింది. తరువాత అతీగతీ లేకుండా పోయింది. అప్పటి నుంచి ఆయకట్టు రైతులు ఎత్తిపోతల పథకం మరమ్మతులు చేయాలని రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులను పలుసార్లు కలిసి మొరపెట్టుకున్నారు. అయిన కూడా ప్రభుత్వం నుంచి స్పందన లేదు.

ధోర్నాల పరిస్థితి అధ్వానం..

ధారూరు మండల పరిధిలోని ధోర్నాల గ్రామంలో 27 ఏళ్ల క్రితం కాగ్నా నది ఒడ్డున ఎత్తిపోతల పథకం నిర్మించారు. దీని కింద 350 ఎకరాల ఆయకట్టు భూమి ఉంది. కొన్నాళ్ల పాటు ఆయకట్టు రైతులకు సాగు నీరు సాఫీగా అందాయి. నీటి పారుదల శాఖ నుంచి ఎత్తిపోతల పథకాలను రాష్ట్ర నీటిపారుదల సంస్థకు బదలాయించడంతో ఐడీసీ అధికారులు అందుబాటులో ఉండక పోవడంతో పథకం నిర్వహణ లేక పని చేయలేదు. దీంతో గ్రామ రైతులు పలు సార్లు అధికారులకు చెప్పిన లాభం లేకుండా పోయింది. ఎత్తిపోతల పథకం నిర్వహణ చేసేందుకు జిల్లాలో సంబంధిత శాఖ కార్యాలయం లేక రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

చిన్నారి పెళ్లికూతుళ్లు

సాక్షి, వికారాబాద్:

జిల్లా పరిధిలోని 18 మండలాల్లో గత 16 నెలల్లో మొత్తం 386 బాల్య వివాహాలు చేయడానికి తల్లిదండ్రులు సిద్ధమయ్యారని చైల్డ్‌లైన్ సంస్థ వెల్లడించింది. వీటిలో 202 బాల్య వివాహాలను నిలిపివేసినట్లు ప్రకటించింది. గత 2016 ఏప్రిల్ నుంచి 2017 మార్చివరకు 281 బాల్యవివాహాలు చేసేందుకు అమ్మాయిల తల్లిదండ్రులు ఏర్పాట్లు చేశారు. అనంతరం ఏప్రిల్ నుంచి జూలైవరకు మొత్తం 105 బాల్య వివాహాలు జరిగాయి. గత ఏప్రిల్‌లో 47, మేలో 31, జూన్‌లో 19, జూలైలో 8 బాల్య వివాహాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో చైల్డ్‌లైన్ ప్రతినిధులు 62 వివాహాలకు బ్రేక్ వేయించారు. పైగణాంకాల ప్రకారం గత 16 నెలల కాలంలో జిల్లాలో మొత్తం 386 బాల్యవివాహాలు చేయాలని ఏర్పాట్లు చేసుకోగా వీటిలో 264 చైల్డ్‌లైన్ సంస్థ అప్రమత్తం కావడంతో ఆగిపోయాయి.

ప్రధాన కారణాలు ఇవే..

బాల్య వివాహాలు చేసేందుకు ప్రధాన కారణాలు నిరక్షరాస్యతతో పాటు పేదరిక కారణమని సర్వేలు చెబుతున్నాయి. 2011 జనాభా లెక్కల ప్రకారం జిల్లాలో 9,27,140 జనాభా ఉంది. వీరిలో పురుషులు 4,63,350, మహిళలు 4,63,790 మంది ఉన్నారు. వీరిలో మొత్తం అక్షరాస్యులు 4,70,374 మంది అంటే 57.91 శాతంగా ఉన్నారు. అక్షరాస్యుల్లో పురుషులు 2,32,236, మహిళలు 1,97,138 మంది. పురుషుల అక్షరాస్యతా శాతం జిల్లాలో 67.58 ఉండగా, మహిళలు కేవలం 48.32 శాతం మాత్రమేనని అధికారిక లెక్కలే వెల్లడిస్తున్నాయి.

2016 ఏప్రిల్ ఒకటి నుంచి 2017 మార్చి 31వరకు జిల్లాలో మొత్తం 281 బాల్య వివాహాలకు ఏర్పాట్లు చేశారు. ఏప్రిల్ ఒకటి నుంచి జూలై 31వరకు మరో 105 పెళ్లిళ్లకు అమ్మాయిల తల్లిదండ్రులు సన్నద్ధమవగా వీటిలో 62 వివాహాలను చైల్డ్‌లైన్ నిలిపివేసింది. ఈ లెక్కల ప్రకారం జిల్లాలో 16 నెలల కాలంలో 386 బాల్యవివాహాలు నిర్వహించాలని ఏర్పాట్లు చేసుకోగా వీటిలో 264 బాల్య వివాహాలు ఆపేసి బాలికల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేసినట్లు చైల్డ్‌లైన్ సంస్థ తెలిపింది.

ఆయా వర్గాల వారీగా..

ఆయా సామాజికవర్గాల వారీగా తీసుకున్నట్లయితే 2016 ఏప్రిల్ నుంచి 2017 ఏప్రిల్ వరకు బీసీ, ఎస్సీ, ఎస్టీల్లోనే అధికశాతం బాల్య వివాహాలకు యత్నించారు. వెనుకబడిన తరగతులు (బీసీ)లో 150 (53.4శాతం), మైనారిటీలో 10 (3.6శాతం), ఓసీల్లో 16 (6శాతం), ఎస్సీలు 74 (26.3శాతం), ఎస్టీలు 31 (11శాతం)తో మొత్తం 281 బాల్య వివాహాలు ఏడాదిలో జరిగాయి. అదే విధంగా అన్ని వర్గాల్లో కలిపి 2017 ఏప్రిల్ 1నుంచి జూలై 31వరకు మరో 105 బాల్యవివాహాలు చేసేందుకు నిర్ణయించినట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. విద్యాపరంగా ఏడాదిలో జరపాలని నిర్ణయించిన 281 వివాహాల్లో నిరక్షరాస్యులు 17 (6శాతం), 10వతరగతి లోపు 150 (53శాతం), ఇంటర్ 52 (18శాతం), డిగ్రీ 3 (1శాతం), డ్రాపవుట్స్ 59 (21శాతం) జరిగాయి. అదేవిధంగా 10వ తరగతిలోపు చదువు ఆపేసిన డ్రాపవుట్స్ 57 (96శాతం), ఇంటర్‌స్థాయిలో చదువు ఆపేసిన డ్రాపవుట్స్ 2 (3శాతం) మంది ఉన్నారు.

చైల్డ్‌లైన్ విశేష కృషి

బాల్యవివాహాల నిరోధానికి చైల్డ్‌లైన్ సంస్థ విశేషంగా కృషిచేస్తున్నది. 2016 ఏప్రిల్ నుంచి 2017 మార్చి వరకు 281 మందికి బాల్య వివాహాలు చేయడానికి ఏర్పాట్లు చేయగా వీటిలో 202 వివాహాలను అధికారులు ఆపారు. తమకు సమాచారం అందడంతో బాలికల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ చేసి ఆపిన కేసులు 202 ఉన్నాయన్నారు. వీటిలో పెళ్లిళ్ల జరిగిన కేసులు 45 ఉన్నాయి. బాల్యవివాహాల నిరోధానికి ప్రభుత్వాలు చట్టాలు చేసినా ఫలితం లేకుండా పోతుంది. 2006లో ప్రభుత్వం బాల్యవివాహాల నిరోధక చట్టాన్ని తీసుకొచ్చింది. చట్టం అమలుకు 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం జీఓనం.13 పేరుతో మరో జీవోను తీసుకువచ్చింది. ఇందులో బాల్యవివాహాల నిరోధానికి ఏస్థాయిలో ఎవరు చర్యలు తీసుకోవాలో స్పష్టంచేసింది. గ్రామస్థాయిలో వీఆర్వో, మండల స్థాయిలో తహసీల్దార్ లేదా ఐసీడీఎస్ సూపర్‌వైజర్, డివిజన్ స్థాయిలో సీడీపీఓ లేదా ఆర్డీఓ లేదా సబ్‌కలెక్టర్, జిల్లా స్థాయిలో కలెక్టర్ బాల్య వివాహాలను నిరోధించడంతో పాటుగా చర్యలు తీసుకోవడానికి అధికారం ఉంటుంది. అదే విధంగా గ్రామస్థాయిలో పర్యవేక్షణ కమిటీని సైతం ఏర్పాటు చేసింది. గ్రామస్థాయిలో సర్పంచ్ చైర్మన్, అంగన్‌వాడీ టీచర్ కన్వీనర్‌గా బాల్య వివాహాలను నివారించవచ్చు.

చట్టాలు కఠినంగా అమలు చేయాలి

బాల్య వివాహాలు చేస్తే అమ్మాయిల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. బాల్య వివాహాల నిరోధక చట్టాలను సంబంధిత అధికారులు కఠినంగా అమలు చేయాలి. సక్రమంగా అమలు కాకపోవడంతో ఇంకా బాల్యవివాహాలు చేసేందుకు తల్లిదండ్రులు యత్నిస్తున్నారు. ఏడాదిగా చైల్డ్‌లైన్ దృష్టికి 281 బాల్య వివాహాలు సమాచారం అందడంతో అధికారుల సహకారంతో వాటిలో 202 పెళ్లిళ్లు నిలిపివేశాం. బాల్యవివాహాలు ఎవరైనా చేస్తే క్షేత్రస్థాయిలో అడ్డుకోండి... లేదా చైల్డ్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వండి. ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

–వెంకటేశ్, చైల్డ్‌లైన్ జిల్లా కో–ఆర్డినేటర్

స్వచ్ఛభారత్‌కు అందరి సహకారం అవసరం



రైల్వే స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న సుబ్రహ్మణ్యం తదితరులు



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం

సికింద్రాబాద్ డివిజన్ ఏడీఆర్‌ఎం సుబ్రహ్మణ్యం

అనంతగిరి(వికారాబాద్):

స్వచ్ఛభారత్ విజయవంతం కోసం ప్రజల సహకారం తప్పనిసరి అని సికింద్రాబాద్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ రైల్వే మేనేజర్ డీఏ సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. వికారాబాద్ రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదివారం భారత రైల్వేలు చేపడుతున్న స్వచ్ఛ పఖ్వాడా (పక్షోత్సవాలను) పురస్కరించుకుని పరిసరాలను అన్ని విభాగాల ఉద్యోగులు, ఆయా విభాగాల్లోని కాంట్రాక్టు సిబ్బందితో కలిసి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా రైల్వేప్లాట్‌ఫాంతో పాటు బయట ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. స్టేషన్ భవనంపై పెరిగిన పిచ్చిమొక్కలు, చెత్త చెదారాన్ని పరిశుభ్రం చేశారు. స్టేషన్ ఎదుట చేస్తున్న అడ్డదిడ్డమైన పార్కింగ్‌ను అక్కడి నుంచి తొలగించారు. ఈ సందర్భంగా ఏడీఆర్‌ఎం సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. 15 రోజులు ప్రత్యేక ప్రణాళికతో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే రైల్వే స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛభారత్ విషయంలో ప్రతివ్యక్తిలో 'మనం చేయాలి' అనే భావన వస్తే విజయవంతం అవుతుందన్నారు. మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకుందాం అనే ఆలోచన ప్రతిఒక్కరిలో రావాల్సిన అవసరం ఉందన్నారు. క్లాసెస్–బి రైల్వే స్టేషన్‌ల క్లీనింగ్‌లో భాగంగా వికారాబాద్‌లో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్లాట్‌ఫాంలను శుభ్రంగా ఉంచేందుకు ప్రయాణికులు సహకరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సోమవారం నుంచి రెండు రోజుల పాటు రైళ్లలో స్వచ్ఛ భారత్ నిర్వహిస్తామని తెలిపారు. అన్ని స్టేషన్‌లలో ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. భారత రైల్వే ఈ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకుని చేపడుతుందన్నారు. భారతదేశంలో అతిపెద్ద సంస్థ అయిన రైల్వే నుంచే ఈ కార్యక్రమం చేపట్టాలనే ఉద్దేశంతో తామే ముందుగా చేపడుతున్నామన్నారు. ప్రయాణికులు నిర్లక్ష్యంగా చెత్తను ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని విజ్ఞప్తి చేశారు. 'రైల్వే మనది–మనరం పరిశుభ్రంగా ఉంచుకుందాం' అనే భావన ప్రజల్లో రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. నిత్య జీవితంలో స్వచ్ఛ భారత్ పాత్ర చాలా ముఖ్యమైందన్నారు. కార్యక్రమంలో సీనియర్ డివిజనల్ ఇంజనీర్ జీవీ ప్రసాద్‌రావు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ లింగారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మీనా, అసిస్టెంట్ డివిజనల్ సిగ్నల్ అండ్ టెలికమ్యూనికేషన్ అధికారి సూర్యచందర్‌రావు, వికారాబాద్ ఆర్పీఫ్ సీఐ రమేష్‌రెడ్డి, ఎస్‌ఐ రాథోడ్, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సంజీవరావు, స్టేషన్ మాస్టర్ మోహన్‌రావు, సెక్షన్ ఇంజనీర్ రామాజంనేయులు, సిబ్బంది సత్యనారాయణ, విజయ్‌కుమార్, హరిప్రసాద్, రాములు, నాగరాజు, బాలాజీ ఉన్నారు.

అనుమతి పేరుతో వేధించొద్దు



మాట్లాడుతున్న డాక్టర్ భగవంతరావు

హైదరాబాద్: గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుమతులు పేరుతో పోలీసులు మంటప నిర్వాహకును వేధిస్తే సహించబోమని భాగ్యనగర్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగవంతరావు పేర్కొన్నారు. ఆదివారం సమితి సనత్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ నర్సింగం సతీష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ మంటప నిర్వాహకులతో సమావేశం నిర్వహిచారు. హోం మంత్రి నాయిని నరసింహారెడ్డి, నగర పోలీస్ కమిషర్ మహేందర్‌రెడ్డిలు మంటపాల ఏర్పాటుకు అనుమతులు అవసరం లేదని కేవలం తమకు సమాచారం ఇస్తే సరిపోతుందని చెప్పారని వివరించారు. కొందరు పోలీసులు అనుమతులు తదితర కారణాలు చెప్పి వేధింపులకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. మంటపాల వద్ద సంప్రదాయం ఉట్టిపడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. సమితి కార్యదర్శి శశిధర్, పార్లమెంటు కన్వీనర్ భాస్కర్ ఉన్నారు.

మండపాలకు అనుమతులు తప్పనిసరి





శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రామచంద్రుడు, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత

- సామరస్యంగా పండుగలు జరుపుకుందాం
- అందరూ సహకరిస్తే ప్రశాంతంగా ఉత్సవాలు
- డీజేలకు అనుమతి లేదు
- తాండూరు డీఎస్పీ రామచంద్రుడు

తాండూరు:

వినాయక చవితి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకు నేందుకు అందరూ సహకరించాలని తాండూరు డీఎస్పీ రామచంద్రుడు కోరారు. తాండూరులో ఆదివారం శాంతి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక మండపాల నిర్వాహకులు ఈనెల 23వ తేదీలోపు పోలీసుల అనుమతులు పొందాలని చెప్పారు. ప్రభుత్వ స్థలంలో మున్సిపల్ అధికారులు, ప్రైవేటు స్థలమైతే సంబంధిత వ్యక్తుల నుంచి అనుమతులను పొందాలని తెలిపారు. బాక్సులు ఏర్పాటుకు ప్రత్యేక అనుమతులను తీసుకోవాలన్నారు. తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత మాట్లాడుతూ.. పోలీస్, ఎక్సైజ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, మున్సిపల్ అధికారులు ఉత్సవాలకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా 3 వేల ఎల్ఈడీ విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు. శోభాయాత్రలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా చూస్తానన్నారు. హిందూఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింహులు మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులతో కాగ్నాతోపాటు ఇతర చెరువుల్లో నీళ్లు లేకపోవడంతో ఉత్సవ కమిటీలు చిన్న వినాయకులను ప్రతిష్ఠించాలని సూచించారు. అర్ధరాత్రి వరకు మైక్ సౌండ్ పెట్టొద్దని, నిమజ్జన ఊరేగింపు కోకట్ మార్గంలో రోడ్లను బాగు చేయాలని కోరారు. అన్ని మతాల వారు సోదరభావంతో పండగ జరుపుకోవాలని టీడీపీ ముస్లిం వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు అహద్ ఆకాంక్షించారు. మండపాల వద్ద విద్యుత్ సరఫరాకు తప్పనిసరి అనుమతి తీసుకోవాలన్నారు. సమావేశంలో అర్బన్ సీఐ ప్రతాపలింగం, సీఐ సైదిరెడ్డి, ఎస్ఐ నాగార్జున, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆసిఫ్, కౌన్సిల్ టీడీపీ ఫ్లోర్ లీడర్ సుమిత్‌కుమార్‌గౌడ్, కౌన్సిలర్లు లింగదల్లి రవికుమార్, వినోద్‌జైన్, శ్రీనివాస్, జుబేర్‌లాల, పరిమళ, శోభారాణి, విద్యుత్ శాఖ ఏఈ శివశంకర్‌నాయకులు ప్రభాకర్‌గౌడ్, బోయరాజు, ఇర్ఫాన్, రమేష్, విజయలక్ష్మిపండిత్, కృష్ణముదిరాజ్, పూజారి పాండు, హది తదితరులున్నారు.

పేకాట స్థావరంపై ఎస్‌ఓటీ పోలీసుల దాడి

మొయినాబాద్ (చేవెళ్ల): పేకాట స్థావరంపై ఎస్‌ఓటీ పోలీసులు దాడి చేసి ఐదుగురు పేకటరాయుళ్లను అరెస్ట్ చేశారు. ఈ సంఘటన ఆదివారం సాయంత్రం నాగిరెడ్డిగూడలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అజీజ్‌నగర్‌కు చెందిన ముంజగళ్ల అశోక్, నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన సి.యాదగిరి, కె.మల్లేష్, జీనుకుంట నవీన్, ఇందిరిపాటి ప్రేమ్ కుమార్‌లు ఆదివారం సాయంత్రం నాగిరెడ్డిగూడ గ్రామ సమీపంలో వ్యవసాయ పొలాల వద్ద పేకాట ఆడుతున్నారు. శంషాబాద్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులకు సమాచారం అందడంతో అక్కడికి చేరుకుని దాడి చేసి పేకాటరాయుళ్లను పట్టుకున్నారు. వారి వద్ద ఉన్న రూ.5,500 నగదు, 5 సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకుని మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి తాళం పగులకొట్టి చోరీ

- అంత్యక్రియలకు వెళ్లి వచ్చేలోగా..
- 21 తులాల బంగారం
- 2 కిలోల వెండి అపహరణ

సాక్షి, హైదరాబాద్: ఇంటి తాళం పగులకొట్టి గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడిన సంఘటన నేరేడ్‌మెట్ ఠాణా పరిధిలో జరిగింది. నేరేడ్‌మెట్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి...సైనిక్‌విహార్‌లో ఉంటున్న మురళీధర్ శనివారం ఉదయం బంధువుల అంత్యక్రియలకు హాజరయ్యేందుకు తమిళనాడు రాష్ట్రం సేలంకు వెళ్లగా, ఆయన భార్య లక్ష్మీ అదే రోజు అల్వాల్‌లో జరిగిన బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లి, అక్కడి నుంచి సైనిక్‌పురిలోనే ఉంటున్న తన కుమార్తె ఇంటికి వెళ్లారు.

రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళం పగులగొట్టి లోపలికి వెళ్లి బీరువాలో ఉన్న 21 తులాల బంగారు ఆభరణాలు, రెండు కిలోల వెండి, రూ.20వేల నగదు ఎత్తుకెళ్లారు. ఆదివారం ఉదయం ఇంటికి వచ్చిన పనిమనిషి ఇంటి మెయిన్‌డోర్ పగులకొట్టి ఉన్నట్లు గుర్తించి యజమానికి సమాచారం అందించింది. బాధితుల సమాచారంతో సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు క్లూస్‌టీం, డాగ్‌స్క్వాడ్ తనిఖీలు చ,ఏపట్టారు. లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పెళ్లికి వెళ్లి వచ్చేలోగా..

ఘట్‌కేసర్: పెళ్లికి వెళ్లి వచ్చేలోగా ఇంట్లో చోరీ జరిగిన సంఘటన మండల పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. వెంకటాద్రి టౌన్‌షిప్‌లో దిరావత్ ఉస్సేన్ మరో ముగ్గురు మిత్రులతో కలిసి ఉంటున్నాడు. తన సోదరుని పెళ్లి నిమిత్తం అతను స్నేహితులతో కలిసి మిర్యాలగూడ వెళ్లి 19న తిరిగి వచ్చారు. గుర్తుతెలియని వ్యక్తులు గది తాళం విరగ్గొట్టి రెండు ల్యాప్‌ట్యాప్‌లు, ఒక ఐఫోన్, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రూ.5వేల నగదు ఎత్తుకెళ్లాడు. అయితే అతను తన పని పూర్తి చేసుకుని కొత్త తాళం వేసి తాళం చెవిని డోర్‌మ్యాట్ కింద దాచినట్లు బాధితులు తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో మహిళ దుర్మరణం

సాక్షి, హైదరాబాద్: అపార్ట్‌మెంట్‌లోని బల్కానీలో బట్టలు ఆరవేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి ఓ మహిళ మృతి చెందిన సంఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై విజయ్ కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా అద్దంకికి చెందిన సీతారామమ్మ పది రోజుల కిందట నిజాంపేట్ రాఘవ రెసిడెన్సీలో ఉంటున్న కుమార్తె ఇంటికి వచ్చింది. ఆదివారం ఉదయం కుమార్తె దివ్యతో కలిసి బాల్కనీలో బట్టలు ఆరవేసేందుకు వెళ్లారు. దండంపై బట్టలు ఆరవేస్తుండగా చీర దగ్గర్లో ఉన్న విద్యుత్ తీగలపై పడటంతో కరెంట్ షాక్ తగిలి అపస్మారక స్థితికి చేరుకుంది. కుటుంబసభ్యులు ఆమెను స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతగిరి (వికారాబాద్): గుర్తు తెలియని రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వికారాబాద్ రైల్వే ఎస్ఐ వెంకట్రాంనాయక్ వివరాల ప్రకారం.. వికారాబాద్ నుంచి చిట్టిగడ్డ రైల్వేస్టేషన్ మధ్యలో మూసీ నది ఫ్లెఓవర్ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం ఉందనే సమాచారం అందింది. అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతుడి వయసు 25–30 మధ్య ఉండవచ్చని, ఒంటిపై కుమార్స్ షర్ట్స్‌కు చెందిన బ్లూ వైట్‌చెక్స్ షర్టు, లోపల ఎర్ర టీ షర్టు, కాకి కలర్ ప్యాంట్, ఎత్తు 5.6 వరకు ఉండవచ్చని తెలిపారు. ఎడమకాలుపై మానిన గాయం ఉందన్నారు. మృతదేహాన్ని వికారాబాద్ మార్చురీలో భద్రపరిచారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వైన్స్‌లో యువకుడి మృతి

సాక్షి, హైదరాబాద్: మద్యంసేవించడానికి వైన్స్‌కు వచ్చిన ఓ యువకుడు మృతిచెందిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. బుద్వేల్‌కు చెందిన నర్సింహగౌడ్ కుమారుడు సత్యంగౌడ్ (25) అత్తాపూర్ ఆర్టీఏ కార్యలయంలో పార్కింగ్‌లో పనిచేస్తుంటాడు. ఆదివారం సాయంత్రం సత్యంగౌడ్ మరొకరితో కలిసి ఉప్పర్‌పల్లిలోని అమరావతి వైన్స్‌కు మద్యం తాగేందుకు వచ్చాడు. ఇద్దరు కలిసి మద్యం తాగుతుండగా సత్యం ఒక్కసారిగా కింద పడిపోయాడు. అక్కడి వారు లేపేందుకు ప్రయత్నించగా ఉలుకుపలుకు లేదు. అనుమానం వచ్చి శ్వాసచూడగా అప్పటికే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న రాజేంద్రనగర్ పోలీసులు ఘటనస్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. పర్మిట్‌రూంలోని సీసీ కెమెరా పుటేజ్‌ను పోలీసులు తనిఖీ చేశారు. మృతదేహనికి పంచనామా చేసి అనంతరం పోస్టుమార్టం కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు ఘటనల్లో ఇద్దరి అదృశ్యం

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్ఖూడలో ఇద్దరు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ అహ్మద్‌పాషా తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఎం.అంబికా భవాని(21) ఇటీవలే డిగ్రీ పూర్తి చేసింది. పీజీ కౌన్సిలింగ్ కోసం వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి ఈ నెల 19న బయటకు వెళ్లింది. రాత్రి వరకు తిరిగి రాలేదు. ఆమె రాసిన ఓ లెటర్ ఇంట్లో దొరికింది. నరేశ్ అనే అబ్బాయిని ప్రేమించాను.. అతడితో వెళ్తున్నట్లు ఉత్తరంలో రాసింది. దీంతో తల్లిదండ్రులు ఆదివారం శంషాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

శేరిగూడలో గృహిణి..

శంకర్‌పల్లి: ఓ యువతి అదృశ్యమైన సంఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం కొండకల్ అనుబంధ గ్రామం శేరిగూడకు చెందిన హరిత(19) ఆదివారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళుతున్నానని ఇంట్లో భర్త శివశంకర్‌కు చెప్పి బయటకు వెళ్లింది. మధ్యాహ్నం వరకు ఇంటికి రాకపోవడంతో చుట్టు పక్కల బంధువుల దగ్గర ఎక్కడ వెతికిన కనిపించలేదు.దీంతో వివాహిత తండ్రి నర్సింలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

వికారాబాద్ వాతావరణం

గరిష్టం కనిష్టం
25.7°/21.1°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ట
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2



హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2



గొర్రెలను సంరక్షిస్తే ఎంతో మేలు





డాక్టర్ శ్రీలత, పశువైద్యాధికారి

షాబాద్(చేవెళ్ల):

గొర్రెల పెంపకం లాభదాయకంగా ఉండాలంటే పిల్లలు పుట్టిన వెంటనే శాస్త్రీయ పద్ధతిలో యాజమాన్య, పోషణ, ఆరోగ్యపరిరక్షణ చర్యలు చేపట్టాలని రేగడిదోస్వాడ పశువైద్యాధికారి డాక్టర్ శ్రీలత గొర్రెల కాపరులకు సూచిస్తున్నారు.

పుట్టిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

గొర్రెపిల్ల పుట్టిన వెంటనే ముక్కు, నోరు మీద ఉండే పొర తొలగించి పొడిగుడ్డతో తుడవాలి. బొడ్డు దానంతట అదే విడిపోకపోతే రెండు అంగుళాల పొడవు వరకు కత్తిరించి అయోడిన్‌తో శుభ్రపరచాలి. పుట్టిన గంట లోపు ముర్రు పాలు తాగించాలి. ముర్రుపాలలో ఏ,డీ,ఈ విట మిన్లు, వ్యాధి నిరోధక శక్తి నిచ్చే యాంటిబాడీలు అధికంగా ఉంటాయి. పిల్లలను పొడిగా ఉండి వెలుతురు, గాలి బాగా ప్రసరించే ప్రాంతాల్లో కట్టివేయాలి. పిల్లలను చలి, గాలి నుంచి కాపాడాలి.

పాలు మరిచేవరకు పాటించాల్సినవి..

పాలుమరిచే వరకు (3నెలలు) పిల్లలపై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. పిల్లలను తల్లితోపాటు మందకు పంపకుండా కొట్టంలో ఉంచి పెంచాలి. తల్లితో పాటు పంపితే శక్తి వృథా అయి పెరుగుదల తగ్గుతుంది. ఇంటిదగ్గర పెట్టిన పిల్లలను గాలి, వెలుతురు బాగా ఉండే కొట్టంలో తడికలు కట్టి అందులో వదలాలి. వరిగడ్డి పక్కలో వేస్తేవెచ్చగా ఉండి పిల్లలు మట్టి తినకుండా చూడవచ్చు. కొన్ని ప్రాంతాల్లో గంపకింద పిల్లలను కప్పిపెడతారు. ఇలా చేయడం వల్ల దానికింద రొచ్చుగా తయారై అమ్మోనియా వాయువు విడుదలై పిల్లలు అనారోగ్యానికి గురవుతాయి.

చిన్న పిల్లల పోషణ

గొర్రెపిల్లల్లో పెరుగుదల మొదటి మూడు నెలల్లో ఎక్కువగా ఉంటుంది. ఇలా అధిక పెరుగుదలున్న గొర్రెపిల్లలే ముందు ఆరోగ్యంగా ఉండి ఎక్కువ బరువు తూగి లాభాలు చేకుర్చుతాయి. పాలు మరిచే వయసు వరకు తల్లిపాలకు అదనంగా పోషణివ్వాలి. పిల్ల గొర్రెలను తల్లుల నుంచి వేరుచేసి గదిలో ఉంచి పెంచాలి. పిల్లల గదిలో వేపకొమ్మలు వేలాడదీస్తే పిల్లలు నిదానంగా ఆకు తింటూ అవి జీర్ణించుకోవడానికి అలవాటు పడతాయి.

ఆరోగ్య పరిరక్షణ ..

తల్లిగొర్రెలను మేతకు పంపిన తర్వత వేపాకు లేదా పిల్లల దాణావేసి అన్ని పిల్లల ఆరోగ్యంగా ఉన్నదీ లేనిది చూడాలి. పిల్లల గదిలో కింద మట్టి తినడానికి వీలుండదు. గది రొచ్చుగా, చీకటిగా ఉంచరాదు. మూడునెలల వయసు దాటిన తర్వాత మొదటిసారి నట్టల నివారణ మందు తాపాలి. ఇది ఊపిరితిత్తుల్లోకి పోకుండా జాగ్రత్తగా తాపాలి. దీని తర్వాత 10–15 రోజుల వ్యవధిలో చిటుకువ్యాధి టీకా మందు ఇవ్వాలి. మరో 15రోజులకు రెండో డోసు టీకా ఇవ్వాల్సి ఉంటుంది. తిరిగి 15–30 రోజుల తర్వాత బొబ్బరోగానికి టీకామందు ఇప్పించాలి. ఇలా శాస్త్రీయ పద్ధతులు పాటిస్తూ గొర్రెపిల్లలను పెంచితే వాటిలో పెరుగుదల బాగా ఉంటుంది.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	130	150

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు

సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ



సినీ కార్మికులకు ఉచిత నేత్ర వైద్య శిబిరం



వైద్య శిబిరంలో పాల్గొన్న హీరో గోపిచంద్

హైదరాబాద్: ఫిలింనగర్‌లోని ఫిలించాంబర్‌లో సినీ కార్మికుల కోసం ఆదివారం మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్, వాకర్స్ ఇంటర్నేషనల్, తెలుగు మూవీ డబ్బింగ్ ఆర్టిస్ట్ యూనియన్, కొమర ఫౌండేషన్, మనం సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని సినీ హీరో గోపిచంద్ ప్రారంభించారు. సినీ పరిశ్రమలోని 24 విభాగాల కార్మికులు, వారి కుటుంబ సభ్యుల కోసం నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రమాలు మరింత మందికి స్ఫూర్తి నిస్తాయన్నారు. మా అధ్యక్షుడు శివాజీరాజా, డబ్బింగ్ ఆర్టిస్ట్ యూనియన్ అధ్యక్షుడు పప్పు, ఉపాధ్యక్షురాలు పి.చంద్రిక, కోశాధికారి దామోదర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిరాజ్, అచ్యుత్, సాదురాం ఆస్పత్రి వైద్యులు డాక్టర్ వెంకటాచలం ఉన్నారు.

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు



అనంతగిరి: వికారాబాద్ పట్టణానికి సమీపంలోని అనంతగిరిగుట్టలో మొక్కలు నాటేందుకు జేసీబీ సహాయంలో ఆదివారం గుంతలు తీశారు. గుంతలు తీయడాన్ని ఎంపీడీఓ సత్తయ్య, ఉపాధి హామీ సిబ్బంది పరిశీలించారు. సోమవారం అటవీ శాఖ పీసీసీఎఫ్ ప్రశాంత్‌కుమార్ ఝూతో పలువురు ఫారెస్టు అధికారులు రానున్నట్లు తెలిపారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

ప్రాణాలు పోతున్నా పట్టవా?



చిట్టిగిద్ద రైల్వేస్టేషన్ రోడ్డు పక్కన కంచెలేకుండా..



ఎక్‌మామిడి ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్క పొదల్లో ..



మండల కేంద్రంలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

నవాబుపేట: మండలంలోని వివిధ ప్రాంతాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలేక ప్రమాదాలు జరుగుతున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపు లేని తనంతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూగజీవాలు ప్రాణాలు వదులుతున్నాయి. రోడ్డు పక్కల ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయండి మహప్రభో అని మొత్తుకున్నా వారికి పట్టడంలేదు. మండలంలోని ఎక్‌మామిడి, ఎల్లకొండ, చిట్టిగిద్దస్టేషన్, నవాబుపేట, మాదిరెడ్డిపల్లి గ్రామాల వద్ద ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్లకు అతి దగ్గరలో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఈ రోడ్లపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్డు పక్కనే కంచె లేకుండా ఉండడంతో ఎప్పుడు, ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు భయాందోళనలు చెందుతున్నారు. పశువులు వాటికి తగిలి మత్యువాత పడుతున్నాయి. గతేడాది ఎల్లకొండ, మమ్మదాన్‌పల్లి గ్రామాల్లో మూడు ఎడ్లు ట్రాన్సఫార్మర్లకు తగిలి ప్రాణాలు కోల్పోయాయి. అయినా అధికారులు మాత్రం స్పందించడంలేదు. కనీసం ఆ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె కూడా ఏర్పాటుచేయడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన ట్రాన్స్‌పార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా రోడ్డుకు అతిసమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు త్వరలోనే కంచెలు ఏర్పాటు చేస్తామన్నారు.

న్యూస్ బాక్స్

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 380 మంది హాజరు



తుమ్మలపల్లిలో పరీక్ష రాస్తున్న వయోజనులు

వికారాబాద్: మర్పల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో సాక్షర భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్‌ఐఓసీ పరీక్షలకు 380 మంది వయోజనులు హాజరైనట్లు మండల కోఆర్డినేటర్ రాజు తెలిపారు. ఇందులో పురుషులు 119, స్త్రీలు 261 మంది ఉన్నారన్నారు. వయోజనలకు అందుబాటులో ఉండేలా అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోజనుల సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందజేయనున్నామన్నారు.



మర్పల్లిలో పరీక్ష రాస్తున్న మహిళలు

విత్తన బంతుల తయారీలో విద్యార్థులు నిమగ్నం



విత్తన బంతులు తయారు చేస్తున్న విద్యార్థులు



విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులు

బంట్వారం: ఆదివారం సెలవు దినమైనప్పటికీ విద్యార్థులు విత్తన బంతుల తయారీలో నిమగ్నమయ్యారు. మండలంలోని తొర్మామిడి జెడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం సీడ్ బాల్స్ తయారు చేసి అధికారుల నుంచి అభినందనలు పొందారు. హరితహారంలో భాగంగా దాదాపు 20 రకాల అటవీ విత్తనాలతో విద్యార్థులు సీడ్ బాల్స్ తయారుచేశారు. ఒక్కో బంతిలో ఒక్కోరకం విత్తనం పెట్టారు. ఇలా దాదాపు వందలాది బంతులను తయారు చేశారు. విద్యార్థులు పెద్ద ఎత్తున విత్తన బంతులు తయారు చేయడంపై సర్పంచ్ మొగులయ్య, ఎంపీడీఓ జరణప్ప, ఎంఈఓ చంద్రప్ప సంతృప్తి వ్యక్తం చేశారు. తయారు చేసిన విత్తన బంతులను అడవిలోకి తీసుకు వెళ్లి విసిరేస్తామని విద్యార్థులు తెలిపారు.

రుబెల్లా వ్యాక్సిన్ తప్పక వేయాలి



వికారాబాద్ అర్బన్: రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు తప్పకుండా వేయాలని ఎస్‌ఎంసీ చైర్మన్ల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ పాండు తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ఈ వ్యాక్సిన్ వేశారని, ప్రైవేటులోనూ వేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమన్యాలు ఇప్పటికే వైద్యశాఖ అధికారులకు విద్యార్థుల సమాచారాన్ని అందించారన్నారు. కార్యక్రమం ప్రారంభమై ఐదు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలల్లో రుబెల్లా వ్యాక్సిన్ వేయడం లేదన్నారు. అధికారులు చెప్పిన ప్రకారం వ్యాక్సిన్ వేయడానికి ఇక రెండు రోజుల సమయమే ఉంది. వికారాబాద్‌లో, ఆయా గ్రామాల్లో 30 ప్రైవేటు పాఠశాలల్లో 8వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వ్యాక్సిన్ వేయకుంటే వారు నష్టపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రుబెల్లా వ్యాక్సిన్ వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోకల్ వాయిస్

బీసీ కార్పొరేషన్ రుణాలివ్వండి



నవాబుపేట: రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్ రుణాలివ్వడం లేదు. మండలంలో 2015–16లో 26 యూనిట్లు మంజూరయ్యాయి. కానీ ఇంతవరకు వాటికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వలేదు. అప్పటి నుంచి మళ్లీ రుణాలు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి తక్షణమే రుణాలు మంజూరు చేయాలి.

- మాణయ్య, మార్కెట్ డైరెక్టర్, నవాబుపేట

ఏళ్లు గడిచినా మారని పరిస్థితి



నవాబుపేట: మండల పరిధిలోని యావాపూర్‌లో పదేళ్ల కిందట రూ.12 లక్షలు ఖర్చు చేసి వాటర్ ట్యాంకు నిర్మించారు. కానీ దాన్ని ఇప్పటి వరకూ ప్రారంభించలేదు. ఇంతవరకు అందులోకి నీళ్లు వదిలి, గ్రామంలో నీటిని సరఫరా చేసిన పాపానపోలేదు. దీంతో స్థానిక బోరు వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నారు. ఏళ్లు గడుస్తున్నా పరిస్థితి మారడంలేదు. ట్యాంకు పగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది.

- నర్సింహులు, యావాపూర్, నవాబుపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

జిల్లా వ్యాప్తంగా నమోదైన వర్షం

అనంతగిరి(వికారాబాద్):

జిల్లా వ్యాప్తంగా శనివారం సాయంత్రం నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇందులో భాగంగా ఆయా మండలాల్లో నమోదైన వర్షపాతం (మిల్లీ మీటర్లలో..)

మండలం	పడిన వర్షం
మర్పల్లి	13.4
మోమిన్‌పేట్	18
నవాబుపేట్	5.4
వికారాబాద్	17.2
పూడూర్	9.8
పరిగి	2,6
కుల్కచర్ల	12.4
దోమ	8.4
బొంరాసిపేట్	4
ధారూరు	12.4
బంట్వారం	23.2
పెద్దేముల్	11.2
తాండూరు	10
బషీరాబాద్	13
యాలాల్	10.4
కొడంగల్	11.4
దౌల్తాబాద్	0.6

బంగారు తెలంగాణకు బాటలు వేద్దాం

- సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పేదలకు చేరుద్దాం
- రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి
- కాంగ్రెస్ నుంచి టీఆర్‌ఎస్‌లోకి అక్నాపూర్ గ్రామస్తులు

నవాబుపేట(వికారాబాద్):

బంగారు తెలంగాణ సాధనకోసం సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో నడుద్దామని రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అక్నాపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ బంద్యయ్యగౌడ్, ఉప సర్పంచ్ బంద్యయ్య, మాజీ సర్పంచ్ నర్సింహులు, ఫ్రెండ్స్, అంబేడ్కర్, ముదిరాజ్, మైనార్టీ యూత్‌ల నుంచి శ్రీకాంత్, చంద్రశేఖర్, జాహీర్, నిరంజన్, తదితరులు ఎమ్మెల్యే యాదయ్య, రాష్ట్ర విద్యామౌలిక వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాగేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో టీఆర్‌ఎస్‌లో ఆదివారం చేరారు. మంత్రి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్రంలో కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నారన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి కార్యక్రమాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. వీటిని చూసి కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి వలసలు వస్తున్నాయన్నారు. పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేసి ప్రభుత్వ పథకాలను పేదలకు చేరేలా చూడాలన్నారు. ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గానికి మంత్రిచలవతో కోట్లాది నిధులు తీసుకొస్తున్నట్లు తెలిపారు. గ్రామగ్రామాన పార్టీని బలోపేతం చేసి తిరుగులేని శక్తిగా మారుస్తున్నామన్నారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి, తదితరులు

పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు స్వామిరెడ్డి

అనంతగిరి(వికారాబాద్): 2004 సెప్టెంబర్ 1 తర్వాత నియామకమైన ఉద్యోగ, ఉపాధ్యాయులకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీయూటీఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు స్వామిరెడ్డి, మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు వికారాబాద్‌లోని వైష్ణవి స్కూల్‌లో టీయూటీఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు విఠల్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారు మాట్లాడారు. ఎంతోకాలంగా ఉపాధ్యాయులు పదోన్నతుల కోసం, బదిలీల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ఈ దసరా సెలవుల్లో ఖచ్చితంగా ప్రభుత్వం పదోన్నతులు, బదిలీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లా కేంద్రం అయినందున ఉద్యోగ, ఉపాధ్యాయులకు 20శాతం హెచ్‌ఆర్‌ఏను వర్తింపచేయాలన్నారు. పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం లేనందున ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయని అన్నారు. అర్హత గల ఉపాధ్యాయులకు జేఎల్‌లుగా పదోన్నతులు కల్పించేలా ప్రభుత్వాన్ని ఒప్పిస్తామన్నారు. జోనల్ వ్యవస్థను రద్దు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నందున జీహెచ్‌ఎం, ఎంఈఓ పోస్టులు జిల్లా క్యాడర్‌గా ఉండేలా ప్రభుత్వానికి సంఘం తరుపున ప్రాతినిధ్యం చేశామని, ఉపాధ్యాయులకు లబ్ధి చేకూరే పలు అంశాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించాలని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక పట్ల ఆయా జిల్లాల్లో మండల విద్యాధికారులతో, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఉత్తమ విలువలు గల ఉపాధ్యాయులనే ఎంపిక చేయాలని , పైరవీలకు ప్రాధాన్యత ఇవ్వకూడదని వారు అన్నారు. మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను సాధించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని, అయితే కొంతమంది ఉపాధ్యాయులు మళ్లీ హైకోర్టుకు వెళ్లడం సమంజసంకాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, నాయకులు దేవ్యానాయక్, నర్సింహులు, ప్రభు, ఎల్లయ్య, దేవయ్య, దీపక్, వీరయ్య, భాస్కర్, మైపాల్‌రెడ్డి, భావనారుషి, రాజు, ఆంజనేయులు, నరేందర్, కుమార్, బస్వరాజు, కైసర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మె


మాట్లాడుతున్న పీఎన్ చౌదరి

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2018 ఆగస్టు 1న దేశ వ్యాప్త సమ్మెను చేపట్టనున్నట్లు ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి పిఎన్ చౌదరి అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు కాంట్రాక్టు కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు పోరాటం చేయాలన్నారు. విద్యుత్ శాఖను విభజించాలన్న 2014సవరణకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు, జెన్‌కో, డిస్ట్రిబ్యూషన్ సంస్థలను షెడ్యుల్డ్ పరిశ్రమల జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు హబీబ్, సుధాభాస్కర్, ఈశ్వరరావు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎలక్ట్రిసిటి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నూతన కమిటీని ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన జాతీయ మహాసభల్లో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కెఓ హబీబ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా స్వదేశ్ దేవ్‌రాయ్, ప్రధాన కార్యదర్శిగా పిఎన్ చౌదరి, కోశాధికారిగా ఎస్‌ఎస్ సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా కంచన్ ముఖర్జీ, జేఎస్ రాథోర్, కార్యదర్శులుగా జె ప్రకాశ్, సుమాశేఖర్‌లతో పాటు మరి కొంతమందిని ఉపాధ్యక్షులుగా, కార్యదర్శులుగా ఎన్నుకున్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ఆయూష్ కాంట్రాక్ట్ ఎస్ఎన్‌వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్, తదితరులు

కవాడిగూడ: నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ (ఎన్‌ఆర్‌హెచ్‌ఎం)లో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీస వేతనాలు ఆమలుచేయాలని తెలంగాణ ఆయుష్ కాంట్రాక్ట్ ఎస్ఎన్‌వో అసోసియెషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. అదివారం ఇందిరాపార్కులో రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ..ఆయుష్ ఉద్యోగులకు జీవో నెం. 14 ప్రకారం వేతనాలు పెంచాలని, ఫిబ్రవరి 2016 నుంచి రావాల్సిన ఏరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అలోపతిక్ కాంట్రాక్టు ఉద్యోగస్తుల తరహాలో ఆయుష్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలని కాంట్రాక్ట్ సర్వీస్‌కు వెయిటేజీ ఇస్తూ పర్మినెంట్ చేయాలని కోరారు. ఆయుష్ ఎన్‌ఆర్ హెచ్‌ఎం పరిపాలన విభాగాన్ని పాత పద్దతిలోకి తీసుకరావాలని, ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో అన్ని శాఖలను విభజించిన అధికారులు ఆయుష్‌లో మార్పులు చేపట్టకపోవడం దారుణమన్నారు.ఆయుష్‌ను విభజించి ,31 మందిని చీఫ్ మెడికల్ ఆఫీసర్లుగా నియమించి బాధ్యతలు అప్పటించాలన్నారు. కార్యక్ర మంలో సంఘం ప్రధాన కార్యదర్శి కె.భోజన్న,ఉపాధ్యక్షులు వెంకన్న, సహాయకార్యదర్శి శ్రీధర్, లక్ష్మణ్, శంకర్, నర్సయ్య, రాజమౌళి, ప్రవీణ్, జహీద్, పద్మ, జ్యోత్స్న, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఉప రాష్ట్రపతి రాక నేపథ్యంలో ట్రాఫిక్ ఆంక్షలు

- బేగంపేట విమానాశ్రయం- రాజ్‌భవన్ మధ్య నేడు, రేపు వేర్వేరు సమయాల్లో అమలు

సాక్షి, సిటీబ్యూరో: ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు నగరానికి రానున్న సందర్భంగా ఈయన రాకపోకల నేపథ్యంలో సోమ–మంగళవారాల్లో బేగంపేట విమానాశ్రయం–రాజ్‌భవన్ మధ్య ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ కమిషనర్ మహేందర్‌రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వాహనచోదకులు వీటిని దృష్టిలో పెట్టుకుని తమకు సహకరించాలని కోరారు. సోమవారం ఉదయం 10.45–11.30 గంటల మధ్య, మంగళవారం ఉదయం 7.15–8 గంటల మధ్య బేగంపేట విమానాశ్రయం, పీఎన్‌టీ జంక్షన్, శ్యామ్‌లాల్ బిల్డింగ్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బేగంపేట ఫ్లైఓవర్, గ్రీన్‌ల్యాండ్స్ చౌరస్తా, మోనప్ప ఐలాండ్, నెక్లెస్‌రోడ్ ఎంఎంటీఎస్, రాజ్‌భవన్ రైల్వేగేట్, వీవీ స్టాట్యూ మధ్య ట్రాఫిక్ మళ్లింపులు/ ఆంక్షలు అమలులో ఉండనున్నాయి.

ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు యాదయ్య


చౌడపూర్‌లో పాలకేంద్రాన్ని ప్రారంభిస్తున్న యాదయ్య


రైతులతో మాట్లాడుతున్న నాయకులు

కుల్కచర్ల (పరిగి): ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిదని, ప్రభుత్వం గారడీ మాటలు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు కొళ్ల యాదయ్య విమర్శించారు. కుల్కచర్ల మండలంలోని చౌడపూర్, మందిపల్, వీరాపూర్, విఠలాపూర్, హన్మయ్యపల్లి గ్రామాల్లో ఆదివారం పర్యటించి ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటలు ఎండిపోయి రైతులు నానా అవస్థలు పడుతుంటే వారిని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీని ఏడాదికి ఇంత వేస్తే బ్యాంక్‌ల వడ్డీలకే సరిపోయిందని ఎద్దేవా చేశారు. రుణమాఫీ వలన రైతులకు ప్రయోజనం ఏమీ చేకూర్చలేదని తెలిపారు.

ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రుణమాఫీ చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి దివంగత వైఎస్సార్‌కే సాధ్యమని గుర్తుచేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకునే స్థాయిలో లేదన్నారు. గొర్రెల పంపిణీ ఇప్పటి వరకు కాపర్లకు అందలేదన్నారు.

యువత స్వయం ఉపాధివైపు సాగాలి

యువత స్వయం ఉపాధి రంగంలో ముందుకు వెళ్లాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. చౌడపూర్‌లో పాలకేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కోసం సహాయసహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్‌ఖాద్రీ, కుల్కచర్ల మండల అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు ఆనంద్, నర్సింహులు, రాములు, నరేశ్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి టీఆర్‌ఎస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు

కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి


పులి రాములునాయక్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే టీఆర్‌ఆర్

కుల్కచర్ల (పరిగి): టీఆర్‌ఎస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పులిరాములు నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. 20 ఏళ్లుగా ప్రజానాయకుడిగా ఉంటూ, టీడీపీ, టీఆర్‌ఎస్‌లో పనిచేస్తున్న కనీస గుర్తింపు కూడా లేదని రాములునాయక్ వాపోయాడు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు ఆయన ప్రకటించారు.

నాపరాయి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్

కరన్‌కోట్(తాండూరు): నాపరాయి వ్యాపారులు, గని యజమానులు, కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలు మంత్రి మహేందర్‌రెడ్డికి కనబడటం లేదా అని కాంగ్రెస్ పార్టీ తాండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రమేశ్ ప్రశ్నించారు. ఎన్నికల ముందు తాండూరులో ఇచ్చిన హామీలను మరిచిపోయారని ఆదివారం ఓ ప్రకటనలో ఆరోపించారు. గని యజమానులు లీజు కోసం దరఖాస్తు చేసుకుని నాలుగేళ్లవుతున్నా పెండింగ్‌లోనే ఉన్నాయని తెలిపారు.ఎక్మాయి గుట్టలో గనులలోని కటింగ్ మిషన్లు, ట్రాక్టర్లు పోలీసుల ద్వారా తరలించి కార్మికుల జీవనోపాధికి అవరోధం కలిగిస్తున్నా మంత్రి చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

న్యాయవాది అరెస్ట్

సాక్షి, హైదరాబాద్: మహిళా సబ్ రిజిస్ట్రార్ విధులకు భంగం కలిగించటమే కాక ఆమెను దుర్భాషలాడినందుకుగాను ఓ న్యాయవాదిని సరూర్‌నగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. సీఐ లింగయ్య కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. లింగోజిగూడకు చెందిన బైడి సుభాష్ న్యాయవాదిగా పని చేస్తున్నాడు. ఇటీవల అదే కాలనీలోని కరీముద్దీన్‌కు చెందిన ఇంటిని సుభాష్ కొనుగోలు చేశాడు. ఈనెల 17 రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు సరూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాడు. అయితే హరిరామశర్మ అనే వ్యక్తి వద్ద కరీముద్దీన్ రూ.15లక్షలు అప్పుగా తీసుకుని తిరిగి చెల్లించకపోవటంతో ఇద్దరి మధ్య వివాదం నడుస్తుంది. ఈ నేపథ్యంలో రిజిస్ట్రేషన్ విషయం తెలుసుకున్న హరిరామశర్మ అక్కడికి వచ్చి కోర్టులో కేసు నడుస్తున్నందున రిజిస్ట్రేషన్ నిలిపివేయాలని అధికారులకు లేఖ ఇచ్చాడు. దీంతో సబ్–రిజిస్ట్రార్ వనజాకుమారి లీగల్ ఒపీనియన్ తీసుకున్న తరవాత రిజిస్ట్రేషన్ చేస్తానని సుభాష్‌కు చెప్పటంతో ఆగ్రహానికిలోనైన అతను ఆమెను దూషించడమేగాక డాక్యుమెంట్లు సిద్ధంగా ఉన్నందున రిజిస్ట్రేషన్ ఆపే అధికారం లేదని ఆమెతో వాగ్వాదానికి దిగి బెదిరింపులకు పాల్పడ్డాడు. సబ్‌రిజిస్ట్రార్ ఫిర్యాదు మేరకు పోలీసులు అతడిపై కేసు నమోదు చేశారు. సుభాష్ గతంలో సైబరాబాద్ కమిషనరేట్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసినట్లు తెలిసింది. శనివారం రాత్రి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

మర్కటాలతో తంటాలు

రాచులూరు, చీమలవానికుంట గ్రామస్తుల ఇబ్బందులు


రాచులూరులో ఇళ్లపై గుంపులుగా తిరుగుతున్న మర్కటాలు


చీమలవానికుంటలో తిరుగుతున్న కోతులు

కందుకూరు (ఇబ్రహీంపట్నం): ఆ గ్రామాల్లో కోతులు విచ్చల విడిగా తిరుగుతూ గ్రామస్తుల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. తలుపు తీసి ఉంచితే ఇంట్లోని తినుబండారాలు, వస్తువులు పట్టుకుని పోతున్నాయి. పొలాల్లోని పంటలను పాడు చేస్తున్నాయి. చిన్నారులపై దాడికి యత్నిస్తుండటంతో హడలిపోతున్నారు. ఇది మండల పరిధిలోని రాచులూరు, చీమలవానికుంట గ్రామాల్లోని దుస్థితి.

తప్పని తిప్పలు...

ఆ రెండు గ్రామాల్లో మూడు నెలలుగా కోతులు తిష్టవేశాయి. ప్రారంభంలో నాలుగైదు కన్పించిన కోతుల సంఖ్య క్రమేణా పెరిగిపోయాయని గ్రామస్తులు వాపోతున్నారు. అవి విచ్చలవిడిగా తిరుగుతూ అవస్థలకు గురిచేస్తున్నాయంటున్నారు. తలుపులు తీసి ఉంచితే చాలు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి. ఇంట్లో ఏవైనా తినే వస్తువులు ఉంటే పట్టుకుపోతున్నాయి. గోడ మీద కూర్చొని రోడ్ల పై వెళ్లే వారి వెంట పడుతూ ఇబ్బంది పెడుతున్నాయి. వాటిని తరమాలని చూస్తే మీద పడి కరవడానికి యత్నిస్తుండటంతో గ్రామస్తులు హడలిపోతున్నారు. మరోపక్క మొక్కజొన్న తదితర పంటలు ధ్వంసం చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని అరికట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటున్నాం



కోతులు శిథిలమైన పాత ఇళ్లనే స్థావరంగా చేసుకుని ఉంటున్నాయి. అలాంటి ఇళ్లను గ్రామస్తుల సహకారంతో కూల్చివేస్తున్నాం. – జయమ్మగౌడ్, రాచులూరు సర్పంచ్

ఇబ్బంది పెడుతున్నాయి..



కోతులు పెద్ద సంఖ్యలో తిరుగుతూ ఇబ్బంది పెడుతున్నాయి. తలుపులు తీసి ఉంటే చాలు ఇళ్లల్లోకి చొరబడుతున్నాయి.
– నర్సింహ, చీమలవానికుంట

భర్త తాగుడు మానడం లేదని...


భార్య ఆత్మహత్య

సాక్షి, హైదరాబాద్: తాగుడు మానేయాలని కోరుతున్నా భర్త పట్టించుకోవడం లేదన్న కోపంతో ఓ మహిళ ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ మక్సూద్ అలీ కథనం మేరకు.. ప్రకాశం జిల్లా, లింగంగుట్ట గ్రామానికి చెందిన రామిరెడ్డి, గోవర్ధిని(25) దంపతులు బతుకుదెరువు నిమిత్తం ఇద్దరు పిల్లలతో కలిసి ఏడాది క్రితం నగరానికి వలస వచ్చారు. రామిరెడ్డి ఎమ్మెల్యే, ఎంపీల కాలనీలో ఓ భవనంలో మేస్త్రీగా పని చేస్తున్నాడు. అతను తాగుడుకు బానిసకావడంతో మద్యం మానివేయాలని గోవర్ధిని తరచూ కోరుతున్నా అతను పట్టించుకోలేదు. శనివారం రాత్రి కూడా మద్యం సేవించి వచ్చాడు. మనస్తాపానికి లోనైన గోవర్ధిని ఆదివారం తెల్లవారుజామున ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భర్త వేధింపులపై పోలీసులకు ఫిర్యాదు

సాక్షి, హైదరాబాద్: అదనపు కట్నం కోసం భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఎస్‌ఐ హయామ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివాజీనగర్ కాలనీ చెందిన జగదీశ్వరి, విశాఖపట్నంకు చెందిన ఉత్తమ్‌కుమార్‌లకు 2013లో వివాహం జరిగింది. పెళ్లి సమయంలో జగదీశ్వరి కుటుంబ సభ్యులు 10 తులాల బంగారం, ఒక కిలో వెండి, రూ.10లక్షల నగదు ఇచ్చారు. అనంతరం ఉత్తమ్‌కుమార్ భార్యను తీసుకుని లండన్ వెళ్లాడు. అక్కడ కొద్దిరోజులు బాగానే ఉన్నా ఆ తర్వాత వేధింపులకు పాల్పడేవాడు. అనంతరం ఉద్యోగరీత్యా పూనేకు రాగా, ఉత్తమ్‌కుమార్ తల్లి సుబ్బలక్ష్మి కూడా వారి వద్దే ఉండేది. సొంతంగా వ్యాపారం చేసేందుకు మరో రూ. 20లక్షలు తీసుకురావాలని సుబ్బలక్ష్మితో కలిసి వేధింపులకు పాల్పడమే కాకుండా పలుమార్లు దాడి చేశాడు. దీంతో ఆమె తనను వేధిస్తున్నాడని ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్షరం ఒక ఆయుధం


రంగస్వామి రచనలను ఆవిష్కరిస్తున్న జస్టిస్ రామలింగేశ్వరరావు తదితరులు

సాక్షి, హైదరాబాద్:: అక్షరం ఒక ఆయుధమని సమాజాన్ని ప్రభావితం చేసే శక్తి అక్షరానికి ఉందని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామలింగేశ్వర్ రావు అన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ్యసాహితి సమితి ఆధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త, కవి చక్రవర్తి రంగస్వామి శతజయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్వామి రచనలను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జస్టిస్ రామలింగేశ్వర్‌రావు మాట్లాడుతూ సాహిత్యం మానవీయ విలువలను పెంపొందిస్తుందని, ప్రతి ఒక్కరు ఆదరించి ప్రోత్సహించాలన్నారు. చక్రవర్తి రంగస్వామి ప్రముఖ ప్రజ్ఞాశాలి అని కొనియాడారు. యువభారతి సంపాదకులు సుధామ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రముఖ చిత్రకారులు శీలా వీర్రాజు, చంద్ర, బత్తుల బాపూజీ, రచయితలు డాక్టర్ అక్కిరాజు రమాపతిరావు, వేదగిరి రాంబాబు, ప్రముఖ కవి ఆచార్య ఫణీంద్ర, సాహితీవేత్తలు మంగగిరి ప్రమీలదేవి, పరిగి మదన్‌మోహన్, నవ్యసాహితి సమితి అధ్యక్షులు హేమరాజు విజయ్‌కుమార్, సమన్వయ కర్త చక్రవర్తి సుందర్‌శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఏకాంబరం.. సర్వాంగ సుందరం

సప్త కొలనుల మధ్య కొలువుదీరిన రామలింగేశ్వరుడు
ఉత్సవాలు షురూ..
సర్వం సిద్ధం చేసిన ఆలయ కమిటీ


ఆలయం ఎదుట ధ్వజస్తంభం


నీళ్లపల్లి సమీపంలోని అటవీ ప్రాంతంలో రామలింగేశ్వర ఆలయం


ఏకాంబర రామలింగేశ్వరుడు

బషీరాబాద్(తాండూరు):

జిల్లా సరిహద్దున దట్టమైన అటవీ ప్రాంతంలో సప్త కొలనుల మధ్య వెలసిన ఏకాంబర రామలింగేశ్వరుడు.. సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాడు. ఇక్కడి సప్త కొలనులలో స్నానం ఆచరించి స్వామివారిని దర్శించుకుంటే సకల పాపాలు తొలగి పోతాయని భక్తుల విశ్వాసం. దీంతో ఈ శైవక్షేత్రం విశిష్టతను కలిగి ఉంది. బషీరాబాద్ మండలం నీళ్లపల్లి అటవీ ప్రాంతంలో గల ఈ ఆలయం ప్రతీ శ్రావణమాసంలో చివరి సోమవారం ఉత్సవాలు జరుగుతాయి. అతి పురాతన చారిత్రక ప్రాధాన్యత, విశిష్టతను సంతరించుకున్న ఈ ఆలయానికి ప్రతి ఏటా జరిగే జాతరకు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు గ్రామాలతో పాటు తాండూరు, వికారాబాద్, మహబూబ్‌నగర్, సేడం పట్టణాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. రామలింగశ్వరుడి ఉత్సవాలు సర్వమత సమ్మేళానానికి ప్రతీకగా నిలుస్తాయి. ఈ జాతరకు హిందువులతో పాటు ముస్లిం సోదరులు కూడా వస్తారు. శ్రీరాముని పరమ భక్తుడైన యాకూబ్ సాబ్ జీవ సమాధి మత సామరస్యానికి చిహ్నంగా ఈ ఆలయం పక్కనే కొలనులో ఉంది. ఇక్కడ దర్గాకు ముస్లింలు పూజలు చేసి దర్శించుకుంటారు. అలాగే స్వామి దర్శనానంతరం హిందువులు నీటిలో ఈదుకుంటూ వెళ్లి యాకుబ్‌సాబ్ దర్గాను దర్శించుకుంటారు.

ఉత్సవాలు ప్రారంభం

పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే ఈ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 23 వరకు ఉత్సవాలు జరుగుతాయి. 21న ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, రథోత్సవం కార్యక్రమాలు జరుగుతాయి. భక్తులు భారీగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. 22న లంకాదహనం, 23న ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తారు. ఆలయ కమిటీ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు పూర్తి చేసింది.

ఇదీ ఆలయ చరిత్ర...

నీళ్లపల్లి, మైల్వార్ మధ్య దట్టమైన అటవీ ప్రాంతంలో సప్త కొలనుల మధ్య వెలసిన ఏకాంబర రామలింగేశ్వర దేవాలయం ఎంతో చరిత్రను సంతరించుకుంది. త్రేతా యుగంలో నిర్మితమైనదిగా భావిస్తున్న ఈ ఆలయం నాలుగు వందల గజాల సువిశాలంగా ఉన్న చతురస్రాకారపు కోనేరు నీటి మధ్యలో వెలసింది. త్రేతాయుగంలో రావణబ్రహ్మ సంహరణ అనంతరం కోటి లింగాల స్థాపనలో భాగంగా శ్రీరామ చంద్రుడు ఇక్కడ శివలింగం స్థాపించారనే గాధ చరిత్రకు అనవాళ్లుగా మిగిలాయి. బ్రాహ్మణ హత్య పాతకం నుంచి విముక్తికి గాను సప్త రుషుల సలహా మేరకు శ్రీరామ చంద్రుడు అతి పవిత్ర స్థలాలను ఎంపిక చేసుకుని శివలింగాల ప్రతిష్టాపన చేశారనే గాధ ప్రాచుర్యంలో ఉంది. ఆలయంలో ఉన్న పుష్కరిణిలో స్నానం ఆచరిస్తే పాపాలు తొలగిపోతాయనే ఆనాటి నుంచి పెద్దలు చెబుతూ వస్తున్నారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన రామలింగేశ్వరుడు భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా భక్తుల మదిలో కొలువయ్యారు.

ప్రత్యేక బస్సులు

ఏకాంబర రామలింగేశ్వర దేవాలయ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి తాండూరు, నారయణపేట్, సేడం, పరిగి బస్సు డిపోల నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయని అధికారులు తెలిపారు. ఉత్సవాలకు అన్నీ ఏర్పాట్లు చేశామని ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా








ఫిజికల్ లిటరసీ డే కార్యక్రమం ఆదివారం సందడిగా సాగింది. గచ్చిబౌలిలోని బాలయోగి స్టేడియం ముందు యువతీయువకులు ఉత్సాహంగా గడిపారు. మారథాన్‌లో పాల్గొన్న వారికి ప్లకార్డులు పట్టుకొని స్వాగతం పలికారు. అనంతరం సైక్లింగ్, స్కేటింగ్, బాంగ్రాడ్యాన్స్, స్ట్రీట్ మెడిటేషన్, స్ట్రీట్ గేమ్స్ బాక్సింగ్ చేస్తూ ఎంజాయ్ చేశారు. – హైదరాబాద్

హెల్దీ ఎగ్స్



ఆయుర్ ఎగ్స్‌తో ఆరోగ్యం కాపాడుకోవచ్చని ఆయుర్ ఎగ్స్ మేనేజింగ్ డైరెక్టర్లు చిన్నం ఆదిత్యరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్‌లో ఎగ్స్ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. ఆయుర్వేదిక్ ఆహారంతో కూడిన గుడ్లను వాడడం ఎంతో ఉపయోగమన్నారు. ఆయూర్ ప్లస్, ఆయూర్ ఓమెగా –3 డీహెచ్‌ఏ గుడ్లను వాడడం వలన ఆరోగ్యంగా ఉంటారన్నారు. –హైదరాబాద్



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> **తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.**



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- **నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు**
- **248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ**
- **రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..**
- **విద్యార్థులకు అందని బోధన**
- **భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి**

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు.. | **ముందంజలో ఉన్నవి**

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు
85,42,213

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ–పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ – పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయిస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం–రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.

వికారాబాద్ | సోమవారం | ఆగస్టు | 21 | 2017 సాక్షి

తెరపైకి డి'టెన్షన్'

- పాసైతేనే పై తరగతికి..
- 5, 8 తరగతులకు బోర్డు పరీక్షలు
- కేంద్రం నిర్ణయం

కరన్‌కోట్(తాండూరు): విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. లోపాభూయిష్టంగా ఉన్న వ్యవస్థను చక్కదిద్ది విద్యా విధానాన్ని పటిష్టపరిచేందుకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం కొనసాగుతున్న నాన్ డిటెన్షన్ విధానాన్ని రద్దు చేసి 5, 8 తరగతులకు డిటెన్షన్ విధానం అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ది.సెంట్రల్ అడ్వైజరీ బోర్డు కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1969 నుంచి డిటెన్షన్ విధానం రద్దు చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులందరూ బడిలో చేరి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలనే లక్ష్యంతో నాన్ డిటెన్షన్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. కేవలం 7, 10 తరగతులకు డిటెన్షన్ అమలు చేశారు. 2008 నుంచి 7వ తరగతికి కూడా డిటెన్షన్ తొలిగించారు. కాగా కొత్తగా తెరపైకి వచ్చిన విధానంతో 5, 8 తరగతులకు 10 తరగతి తరగతి తరహాలో బోర్డు పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో ఏదైన సబ్జెక్టులో ఫెయిలైతే మళ్లీ పరీక్ష రాసి పాస్ కావాల్సి ఉంటుంది. ఈ విధానంతో జిల్లాలోని లక్ష మందికి పైగా విద్యార్థులపై ప్రభావం చూపే అవకాశం ఉంది. పాఠశాలల్లో 8వ తరగతి వరకు డిటెన్షన్ ఉండకూడదన్న నిబంధన తొలిగించేందుకు ఇటీవల ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం అమల్లోకి వస్తే సదరు విద్యార్థి పై తరగతికి వెళ్లాలంటే తప్పనిసరిగా ఉత్తీర్ణత సాధించాల్సి ఉంటుంది. ఐదో తరగతి ఉత్తీర్ణత సాధిస్తేనే ఆరో తరగతికి వెళ్తారు. ఎనిమిదో తరగతి పాసైతేనే తొమ్మిదిలోకి వెళ్తారు. ఈ విధానాన్ని అమలు చేయడం వల్ల విద్యలో నాణ్యత, విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది.



విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు



తరగతి గదిలో పాఠాలు వింటున్న విద్యార్థులు

అనుకూల, వ్యతిరేక వాదనలు

డిటెన్షన్ విధానం పట్ల అనుకూల, వ్యతిరేక వాదనలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం 6వ తరగతిలో ప్రవేశించే విద్యార్థుల్లో చాలామందికి కనీస స్థాయి అభ్యాసంపై అవగాహన లేదని, ఇలాంటి వారిలో సామర్థ్యాలు పెరిగే అవకాశం ఉంటుందని, ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుందని పలువురు మేధావుల అభిప్రాయం. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల మధ్య వ్యత్యాసం తగ్గి ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమవుతాయని వారి వాదన. మరోవైపు డిటెన్షన్ విధానం అమలు ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు ఫెయిల్ అయితే చదువుకు దూరమవడంతో పాటు డ్రాప్ అవుట్స్ పెరిగే అవకాశం ఉందని మరో వర్గం వాదన. డ్రాప్ అవుట్ అయిన వారు బాల కార్మికులుగా మారే ప్రమాదముందని వారంటున్నారు.

తల్లిదండ్రుల్లో బాధ్యత పెరుగుతుంది



డిటెన్షన్ విధానం అమలు ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల్లో బాధ్యత ఉపాధ్యాయుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. పిల్లలు శ్రద్ధ చూపి కష్టపడి చదువుతారు. ఉపాధ్యాయులు బోధనలో ఆధునిక మెలకువలు పాటించి విద్యార్థుల ఉత్తీర్ణతకు కృషి చేస్తారు. ఈ విధానం విజయవంతం కావాలంటే ముందుగా అన్ని ప్రాథమిక పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించి ఉపాధ్యాయుల కొరత తీర్చి బలోపేతం చేయాలి.

– జయపాల్‌రెడ్డి, పీఆర్టీయూ అధ్యక్షుడు, తాండూరు

జీఎస్టీతో నష్టం

హైదరాబాద్: రైల్వే కాంట్రాక్టు పనుల్లో భాగంగా జులై1కి ముందుకు ఖరారైన టెండర్లకు జీఎస్టీ పన్ను విధానాన్ని అమలు చేయరాదని దక్షిణ మధ్య రైల్వే జోనల్ కాంట్రాక్టర్లు అన్నాపరు. ఆదివారం సికింద్రాబాద్‌లోని రైల్వే కాంట్రాక్టర్ల కార్యాలయంలో ఇండియన్ రైల్వే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జీఎస్టీ పన్నుతో రైల్వే కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. జులై 1కి ముందు కేటాయించిన టెండర్లకు కూడా పన్నులు విధించడం దారుణమన్నారు. దాని తమపై రూ. 520 కోట్ల భారం పడుతుందని తెలిపారు. జులై 1కి ముందు కేటాయించిన టెండర్లకు పాత పద్ధతిలోనే పన్ను విధించాలని కోరారు. ఈ విషయమై ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు అరుణ్‌జైట్లీ, సురేష్ ప్రభు, జీఎస్టీ కౌన్సిల్‌లలో వినతిపత్రాలు సమర్పించామన్నారు. అయితే వారు స్పందించనందున ఆదివారం నుంచి టూల్ డౌన్(పనులు నిలిపివేయడం)ను చేపట్టినట్లు తెలిపారు. అన్ని విభాగాల కాంట్రాక్టర్లు విధులు బహిష్కరించి ఆందోళనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేది లేదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రైల్వే కాంట్రాక్టర్లు

జీవం పోసిన వర్షాలు

కళకళలాడుతున్న హరితహారం మొక్కలు

బషీరాబాద్(తాండూరు): నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు హరితహారం మొక్కలు కళకళలాడుతున్నాయి. గత నెల 12న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలు వర్షాల్లేక ఎండుముఖం పట్టాయి. ఈ కార్యక్రమంలో శాఖల వారీగా మొక్కలు నాటి సంరక్షించాలని టార్గెట్ ఇచ్చింది ప్రభుత్వం. ఇందులో భాగంగా ఆయా శాఖల అధికారులు మండలంలోని కార్యాలయాలు, పాఠశాలలు, ఖాళీ స్థలాలు, అటవీ ప్రాంతాలు, రెవెన్యూ భూముల్లో భారీగా మొక్కలు నాటారు. అయితే మొక్కలు నాటిన కొన్నాళ్ల తర్వాత వరకు వర్షాలు పడకపోవడంతో అక్కడక్కడ ఎండుముఖం పట్టాయి. లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా నుంచి బషీరాబాద్ వరకు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఎండుముఖం పట్టడంతో కొన్ని రోజుల పాటు ట్రాక్టర్ల ద్వారా నీళ్లు పోశారు. అయితే నాలుగు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు మొక్కలు చిగురించి ఏపుగా పెరుగుతున్నాయి. పోలీసులు నాటిన మొక్కలు కూడా వర్షాలకు పచ్చగా కళకళలాడుతున్నాయి. బషీరాబాద్ సమీపంలోని మోడల్ పాఠశాల దగ్గర రెవెన్యూ మొక్కలకు వర్షాలతో పునరుజీవం వచ్చింది. కొత్లాపూర్, దామర్‌చెడ్, నీళ్లపల్లి, మైల్వార్ అటవీ ప్రాంతంలో నాటిన అటవీశాఖ మొక్కలు కూడా వర్షాలకు ఏపుగా పెరుగుతున్నాయి. కార్యాలయాల దగ్గర, పాఠశాలల ఆవరణలో నాటిన మొక్కలకు ట్రీగార్డులు అమర్చక పోవడంతో మేకలకు ఆహారంగా మారుతున్నాయి. అధికారులు సంరక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మొక్కల మొదలులో నిలిచిన వర్షపు నీరు



కళకళలాడుతున్న హరితహారం మొక్కలు

మొక్కలకు మేలు చేశాయి



హరితహారం ద్వారా నాటిన మొక్కలకు ఈ వర్షాలు పునరుజీవం పోశాయి. ఇప్పుడు కురిసిన వర్షాల వల్ల ఇంకా నెల రోజులైనా నీళ్లు లేకున్నా మొక్కలు బతుకుతాయి. అటవీ శాఖలో నాటిన ప్రతీ మొక్క బతుకుతుంది. సకాలంలో వర్షాలు కురవడంతో మొక్కలకు మేలు జరిగింది.

– జర్నప్ప, ఫారెస్టు, బీట్ ఆఫీసర్

పెసరకు వర్షం దెబ్బ



మోమిన్‌పేటలోని ఎన్కేపల్లిలో కోతకొచ్చిన పెసర

మోమిన్‌పేట(వికారాబాద్): మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా తయారైంది పెసర సాగు చేసిన రైతు పరిస్థితి. వాతవరణం అనుకూలించక ప్రతి సంవత్సరం సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. రైతు ధైర్యంగా సాగు చేసినా అతివృష్టి, అనావృష్టి కారణంగా ఎప్పుడు నష్టాలను మూటగట్టుకుంటున్నాడు. పూత కాత దశలో వరుణుడు కరుణించక సగానికి తక్కువగా కాసిన పంటకు చేతికొచ్చే సమయంలో తుంపర వర్షం చేతికందకుండా చేస్తోంది. పంట కోత దశలో ఉండడం, తుంపర వర్షాలు కురవడంతో రైతు కంటికి కునుకులేకుండా చేస్తోంది. ఎంతో కొంత చేతికొస్తుందని ఆశించిన రైతన్నకు వరుణుడు దెబ్బ తీస్తున్నాడు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఖరీఫ్‌లో 300 ఎకరాల్లో పెసరను సాగుచేశారు. మొదట్లో ఏపుగా వచ్చిన పంట పూత కాత దశలో వర్షాలు లేక కాపు సగానికిపైగా పడిపోయింది. ఇప్పుడు కోత దశకు రావడంతో తుంపర వర్షం పడుతుండడంతో రైతన్న ఆశలు అడియాశలవుతున్నాయి. పెసర రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆర్థిక ప్రోత్సాహానికి 'కిసాన్ బంధు'

- రైతు కుటుంబాల్లో భరోసా నింపే సాయం: సంస్థ ప్రతినిధులు
- రేగడి మైలారం చెరువు, పాఠశాల దత్తతకు పరిశీలన

బొంరాస్‌పేట(కొడంగల్):

రైతు కుటుంబాలకు భరోసా కల్పించి ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందించేందుకు కిసాన్ బంధు సంస్థ పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని ఆ సంస్థ అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షురాలు స్నేహ తెలిపారు. తమసంస్థ ఆధ్వర్యంలో రైతు ఆత్మహత్య కుటుంబాలకు ఆర్థిక సహాయం, పేద రైతులు, పేద విద్యార్థులకు సహాయపడేందుకు పలు కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుకొచ్చామని అన్నారు. ఇందులో భాగంగా మండలంలోని రేగడిమైలారం పటేల్‌చెరువును అభివృద్ధి పర్చి, ఆయకట్టు రైతులకు సుధీర్ఘ కాలం సాగునీరందేలా పనులు చేపట్టేందుకు ఆదివారం పరిశీలించారు. అందుకు ప్రతిపాదనను తయారు చేస్తున్నట్లు తెలిపారు. పటేల్ చెరువుకు వర్షపు నీరు చేరేందుకు కాల్వల ఏర్పాటు, చెరువు పూడికతీత, ఒండ్రుమట్టి తరలింపు, కట్ట, తూము, అలుగు మరమ్మతు పనులు, పంట పొలాలకు కాల్వల ఏర్పాటు పనులు చేయవచ్చునని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కొడంగల్ ప్రాంతానికి సాగునీరు సక్రమంగా లేనందున వలసలు, పేదరికం, రైతుల ఆత్మహత్యలు చోటుచేసుకుంటున్నాయని సంస్థ ప్రతినిధులకు తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్ వివరించారు. దీనిపై చెరువుల మరమ్మతులు చేయించాలని ప్రతినిధులను ఆయన కోరారు. గ్రామంలోని ఎస్సీ కాలనీకి తాగునీరు సరఫరా అయ్యేందుకు బోరు నుంచి పైపులైన్ కనెక్షన్ ఇప్పించేందుకు ముందుకొచ్చారు. అనంతరం స్థానిక పాఠశాలలో మౌలిక సదుపాయాలు, విద్యాబోధనపై తెలుసుకుని పాఠశాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే పలు సౌకర్యాలు కల్పించేందుకు ముందుకొచ్చినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఇందులో కిసాన్ బంధు సంస్థ సభ్యులు ఫణింద్ర, సాయికిరణ్, యూత్ ఫర్ సేవా సభ్యులు, సంస్థ ఇరిగేషన్ విభాగం పరిశీలకులు పాల్గొన్నారు.



పటేల్ చెరువును పరిశీలిస్తున్న కిసాన్ బంధు ప్రతినిధులు

నేడు లక్ష బిల్వార్చన

సాక్షి,హైదరాబాద్: శ్రావణ బహుళ అమావాస్య సందర్భంగా సోమవారం సాయంత్రం 5 గంటలకు లక్డీకాపూల్‌లోని వాసవిసేవా కేంద్రంలో లక్ష బిల్వార్చన నిర్వహిస్తున్నట్లు సేవాకేంద్రం అధ్యక్షుడు చీకట్‌మర్ల అశోక్‌కుమార్ తెలిపారు. ఈ పూజల్లో పాల్గొనే పురుషులు పంచె, మహిళలు పట్టుచీర ధరించి రావాలన్నారు.

బంజారా తీజ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తలసాని తదితరులు

సాక్షి,హైదరాబాద్: బంజారా తీజ్‌మేళాను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. ఈనెల 29న రవీంద్రభారతిలో నిర్వహించే తేజ్‌మేళా వాల్‌పోస్టర్‌ను ఆదివారం అమీర్‌పేట డివిజన్ బాపూనగర్‌కు చెందిన గిరిజనులు మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో అమీర్‌పేట కార్పొరేటర్ శేషుకుమారి, ఎం.లలితాచౌహాన్, హరిసింగ్‌జాదవ్, వంశీ, గోపీలాల్‌చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాష, సంస్కృతులను పరిరక్షించాలి

జస్టిస్ పీఎస్ నారాయణ

సాక్షి,హైదరాబాద్:

తెలుగు భాష, సంస్కృతి ఎంతో విశిష్టమైందని, దీని పరిరక్షణకు అందరూ కృషి చేయాలని మహదాయి కమిషన్ సభ్యుడు, జస్టిస్ పీఎస్ నారాయణ అన్నారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో 70వ స్వాతంత్ర్య దినోత్సవ సభ న్యూఢిల్లీలో జరిగింది. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పీఎస్ నారాయణ శాంతి భారత్, సేవా భారత్ పురస్కారాలను ప్రధానం చేశారు. సినీ దర్శకుడు లక్ష్మణరేఖ గోపాలకృష్ణ, కాచం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్తా, విద్యావేత్త డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి, నేహెమ్యా ఫౌండేషన్ అధ్యక్షుడు లంకెపల్లి శ్రీనివాస్, అల్వాల్ ఆర్యసమాజ్ అధ్యక్షుడు వేదవ్రత్ శాంతి భారతి పురస్కారాలు అందుకున్నారు. ప్రఖ్యాత నర్తకులు రాంపసమర్తి విఠల్, డాక్టర్ భారతీ విఠల్‌లు జీవన సాఫల్య పురస్కారం అందుకున్నారు. తోట సత్యనారాయణ, టీటీ రాధాకృష్ణారావు, బాలరాజు, తోట సుధారాణి, ఎన్.వెంకటేశ్వర్లు సేవాభారత్ పురస్కారాలు అందుకున్నారు. సంస్థ కార్యదర్శి జి.కృష్ణ, వ్యాఖ్యాత మదన్‌గుప్తా కార్యక్రమంలో పాల్గొన్నారు. సభకు ముందు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ఆహూతులను అలరించాయి.

వైభవంగా లక్షబిల్వార్చన



ధారూరులో పూజలందుకున్న స్వామి



కరన్‌కోట్: లక్ష బిల్వార్చనలో పాల్గొన్న దంపతులు



కరన్‌కోట్: తాండూరులో పూజలందుకున్న మహాశివుడు

కరన్‌కోట్(తాండూరు): తాండూరు పట్టణంలోని కోటేశ్వరాలయంలో ఆదివారం లక్ష బిల్వార్చన మహోత్సవం వైభవంగా నిర్వహించారు. శివసహస్రనామ పారాయణ సమితి ఆధ్వర్యాన మహాశివుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా 100మందికి పైగా దంపతులు పాల్గొని శివునికి బిల్వార్చన చేశారు. అనంతరం సిద్ధిలింగయ్యస్వామి ఆధ్వర్యంలో శివపారాయణం పఠించారు. సమితి సభ్యులు సంగమేశ్వర్, ప్రకాష్, ఉదయశంకర్, సతీష్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో..

ధారూరు(వికారాబాద్): మండల కేంద్రంలోని వీరభద్రేశ్వరాలయంలో ఆదివారం లక్ష బిల్వార్చాన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9గంటల నుంచి ఆలయంలో శివ లింగానికి రుద్రాభిషేకం, స్వామి వారికి లక్ష బిల్వార్చాన చేశారు. విఘ్నేశ్వర, సుబ్రహ్మణ్యేశ్వర, వీరభద్రేశ్వర, పార్వతిదేవి విగ్రహాలకు పూజలు నిర్వహించి అలంకరించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా భక్తులు మారేడు పత్రితో స్వామివారిని కొలిచారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. సాయంత్రం వేళలో వీరభద్రేశ్వరస్వామి పల్లకీ సేవ నిర్వహించారు. ఆలయ పూజారులు చెన్న బసవయ్యస్వామి కుమారస్వామి అధ్యక్షతన పూజలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళా భక్తులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

దూసుకుపోదామిలా..



ద్విచక్రవాహనంపై వెళ్తున్న సతీష్



బైక్‌పై బిగించిన గొడుగు

వర్షం వస్తే వాహనంపై వెళ్లలేకపోతున్నారా.. తడిసిపోతామని భయపడుతున్నారా.. ఇప్పుడు అలా భయపడాల్సిన పని లేదు. ద్విచక్ర వాహనాలపై ఏర్పాటు చేసేలా కొత్త గొడుగులు అందుబాటులోకి వచ్చాయి. ఎంత వేగంగా వెళ్లినా తడవకుండా, ఎండ కొట్టకుండా ఎంత దూరమైనా ప్రయాణం చేయవచ్చు. పెద్దేముల్ మండల కేంద్రానికి చెందిన పెండ్యాల సతీష్ తన బైక్‌కు ఈ గొడుగు బిగించుకున్నాడు. ఎండా, వానల నుంచి దీని ద్వారా రక్షణ లభిస్తుందని తెలిపాడు.

– తాండూరు:

ప్రజాకళాకారుడు బోనాల ప్రకాశ్‌కు డాక్టరేట్



సాక్షి,హైదరాబాద్: ప్రజాకళాకారుడు బోనాల ప్రకాశ్‌కు తెలుగు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం చేసింది. పేద కుటుంబంలో జన్మించిన ప్రకాశ్‌కు చదువుపై మక్కువ ఎక్కువ. తనకున్న పరిజ్ఞానంతో జానపద కళలు ప్రదర్శిస్తూనే చదువును కొనసాగించారు. సారా నిషేధం, కుటుంబ నియంత్రణ వంటి ప్రభుత్వ కార్యక్రమాల ప్రచారంలో పాల్గొని పాటలు పాడేవారు. రేడియో, దూరదర్శన్‌లలో గ్రామ దర్శిని కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 'ప్రసార సాధనాలుగా జానపద గేయాలు, ఒక పరిశీలన 'అనే అంశంపై బోనాల ప్రకాశ్ పరిశోధన చేసిన పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు.

మోడుబారినా..



పచ్చని చెట్లతో ఆహ్లాదంగా.. కనువిందు చేస్తున్న పకృతిలో ఒడిలో.. మోడుబారిన ఓ వృక్షం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. బషీరాబాద్ మండలం గొట్టిగకుర్దు కనిపించిన ఈ దృశ్యాన్ని 'సాక్షి' కెమెరా క్లిక్‌మనిపించింది.

– బషీరాబాద్(తాండూరు):

నిర్లక్ష్యపు తోరణం!

కొడంగల్:

ఆర్‌అండ్‌బీ అధికారుల అలసత్వంపై పర్యాటకులు, ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. పట్టణానికి 22 కిలోమీటర్ల దూరంలో కర్ణాటకా రాష్ట్ర సరిహద్దు ఉంది. సరిహద్దు ప్రాంతంలో కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం స్వాగత బోర్డులతో పాటు ఆ రాష్ట్ర గొప్పతనాన్ని తెలిపే కటౌట్లను ఏర్పాటు చేసింది. ఈ ప్రాంతం నుంచి కర్ణాటక రాష్ట్రానికి వెళ్లే ప్రజలకు స్వాగత బోర్డులు ఆహ్వానం పలుకుతున్నాయి. అయితే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి మూడేళ్లు దాటినా ఆర్‌అండ్‌బీ అధికారుల్లో మాత్రం చలనం లేదు. బోర్డులు మార్పించడానికి కూడా తీరిక లేకుండా పోయింది. ఆంధ్రప్రదేశ్ సమైక్య రాష్ట్రంగా ఉన్నప్పుడు సరిహద్దు ప్రాంతంలో హైదరాబాద్– బీజాపూర్ అంతర్రాష్ట్ర రహదారిపై



ఉమ్మడి ఏపీలో ఏర్పాటు చేసిన స్వాగత బోర్డు

గతంలో ఏర్పాటు చేసిన బోర్డును ఆర్‌అండ్‌బీ అధికారులు తొలగించలేదు. అది గాలికి చిరిగిపోయింది. తెలంగాణ ఏర్పాటు జరిగిన తర్వాత బోర్డును మార్చాల్సిన అధికారులు సరిహద్దు వైపు కన్నెత్తి చూడలేదు. తెలంగాణ ప్రత్యేకత, విశిష్టతలను వివరించే బోర్డులతో పాటు స్వాగత తోరణాలను ఏర్పాటు చేయాల్సిన అధికారులు పట్టించుకోలేదు. తెలంగాణా ఏర్పడి ముచ్చటగా మూడేళ్లు గడుస్తున్నా.. అధికారులకు మాత్రం బోర్డులు రాయించే తీరిక లేకుండా పోయిందని ప్రజలు, పర్యాటకులు మండిపడుతున్నారు.



కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డు



వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30

నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00



నాగసాన్‌పల్లికి వంతెన నిర్మించాలి

బంట్వారం(కోట్‌పల్లి): పంచాయతీరాజ్ రోడ్డుకు వంతెన (బ్రిడ్జి) లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్‌పల్లి మండలంలోని నాగసాన్‌పల్లి పీఆర్ రోడ్డు మధ్యలో పెద్దవాగు ఉంది. వర్షాలు కురిస్తే ఈ వాగు పారుతుంది. వాగు దాటలేక గ్రామస్తులు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోవాల్సి వస్తోందని వాపోతున్నారు. పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజీవరావు స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య జఠిలం

- భారీ వాహనాల రాకతో ట్రాఫిక్ ఇబ్బందులు
- హెవీ వెయిట్ వాహనాలు వచ్చే రోడ్లన్నీ గుంతలే
- గృహకల్ప రోడ్డు బాగుచేస్తేగానీ తీరనిసమస్య



బీజేఆర్ చౌరస్తాలో వెళ్తున్న లారీ



రైల్వేగేటు వద్ద గుంతలుగా మారిన రోడ్డు

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వాహనాల రాక భారీగా పెరిగింది. ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్య ఇలా ఉండగానే తాండూరు నుంచి భారీ వాహనాలు, హెవీ వెయిట్ వాహనాలు నేరుగా పట్టణంలోకి వస్తుండడంతో సమస్య మరింత తీవ్రమైంది. తాండూరు నుంచి నాపరాతి, సుద్ద, సిమెంట్ లారీలు రోజుకు వందల కొద్ది హైదరాబాద్, సంగారెడ్డికి వెళ్తుంటాయి. తాండూరు నుంచి వచ్చే హెవీ వెయిట్ వాహనాలన్ని ధారూరు మండలం కేరెళ్లి గ్రామం వద్ద నుంచి మళ్లీ బుగ్గరామేశ్వరం మీదుగా మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లిలో కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ మీదుగా వికారాబాద్‌లోని బీజేఆర్ చౌరస్తాకు చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్, సంగారెడ్డి వైపు మళ్లి పోతుంటాయి. మూడేళ్లుగా పట్టణంలో వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో భారీ, హెవీ వెయిట్ వాహనాలను పోలీసులు దారి మళ్లిస్తున్నారు. రాజీవ్ గృహకల్ప పక్కనుంచి రిక్షా కాలనీ మీదుగా వికారాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాకు వాహనాలు చేరుకునేలా చర్య లు తీసుకున్నారు. గృహకల్ప వద్ద ఓ చెక్ పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను పట్టణంలోకి రాకుండా దారిమళ్లించారు. రో డ్డు నిర్మాణం పనులు ముందుకు సాగకపోవడంతో ట్రాఫిక్ సమస్య మొదటికొచ్చింది.

నిర్మాణంలో జాప్యంతో ఇబ్బందులు

రాజీవ్ గృహకల్ప నుంచి రిక్షా కాలనీ వరకు సుమారు రెండు కిలోమీటర్లు ఉన్న రోడ్డు కొద్ది దూరం మట్టి, కొంత బీటీ రోడ్డు ఉండేది. దీంతో నూతనంగా రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు. సుమారు రూ.2 కోట్లతో రోడ్డు నిర్మాణంతో పాటు మధ్యలో ఓ కల్వర్టు నిర్మించేందుకు ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. సంబంధిత కాంట్రాక్టర్ ఉన్న రోడ్డను తవ్వేయడంతో పాటు, కల్వర్టును నిర్మించేందుకు నడి రోడ్డులో గుంతను తీశాడు. ఈ పనులు జరిగి సుమారు 8నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులు ముందుకు సాగడంలేదు. ఈ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో భారీ, హెవీ వెయిట్ వాహనాలు ఎప్పటిలాగే రామయ్యగూడ మీదుగా పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాకు వస్తున్నాయి.

గుంతలుగా మారిన రోడ్డు

రోజుకు వంద వాహనాలు వస్తుండటంతో సింగల్ రోడ్డుగా ఉన్న రామయ్యగూడ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. హెవీ వెయిట్ వాహనాలు వస్తుండడంతో రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడుతోంది. రామయ్యగూడ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. అనేక మంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాజీవ్ గృహకల్ప నుంచి రిక్షా కాలనీకి వెళ్లే రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని వాహనదారులు, పట్టణప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మోమిన్‌పేట: పండ్లు పంచుతున్న నాయకులు

అనంతగిరి: స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం వికారాబాద్ పట్టణంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మతీన్, కిశోర్‌కుమార్, బందయ్య, వెంకట్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీచేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవాలను కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసింది ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట ఉప సర్పంచ్ నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శుభాష్‌గౌడ్, వెంకట్, బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు శోభన్, ఎరాజ్, హమీద్, గాయజ్, బాబా, అస్లాం, రవి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

Zone Guide

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల అలంకరణ

బంట్వారం(కోట్‌పల్లి): శ్రావణమాసం చివరి రోజు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. కోట్‌పల్లిలోని శివాలయంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం, వినాయక, లక్ష్మీ, గౌరి పూజలతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. స్థానిక భజన మండలి వారు శివనామ స్మరణతో తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అనంతగిరి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. ఈమేరకు పీఆర్‌టీయూ మండల సర్వ సభ్య సమావేశాన్ని వికారాబాద్‌లోని క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు నారాయణరెడ్డి, దత్తాత్రేయ రావు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షులుగా బాబ్యా నాయక్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సువర్ణ, కార్యదర్శిగా అపర్ణ ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్విర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.

a) కుంతకాలు	i) 4
b) రదనికలు	ii) 8
c) అగ్ర చర్వణకాలు	iii) 8
d) చర్వణకాలు	iv) 10
	v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.

a) పుర్రె ఎముకలు	i) 18
b) కపాల ఎముకలు	ii) 22
c) పక్కటెముకలు	iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు	iv) 30
	v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టిండాన్స్
2) టిండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పోరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియేసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భవానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.

జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు

జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao
Subject Expert, Hyderabad.

IBPS RRB Special Reasoning

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10^{th} element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	Gender	Character	Game
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2)** 2 **3)** 4 **4)** 1
5) 4 **6)** 1

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8)** 3; ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):


Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15)** 1; A
16) 4; O Fani Yellow
17) 2; O **18)** 2; O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,
21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?
22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3^{rd} from left) 1 © 5 : (+2 +3)
(3^{rd} from right) P 8 Z (–2 –3)
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6^{th} from left) G 9 A : (–2 –3)
(6^{th} from right) £ L ? (+2 +3)


లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.



పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం



అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!




హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



ముగిసిన లగోరీ పోటీలు



బాలుర విభాగంలో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టు



మైదానంలో క్రీడాకారుల సందడి



బాలికల విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన హర్యానా జట్టు



బాలుర విభాగంలో ద్వితీయ స్థానం సాధించిన మహారాష్ట్ర జట్టు

అనంతగిరి(వికారాబాద్): వికారాబాద్ పట్టణంలోని బ్లాక్‌గ్రౌండ్‌లో రెండు రోజులుగా జరిగిన 5వ జాతీయ లగోరీ జూనియర్ చాంపియన్‌షిప్ పోటీలు ఆదివారం ఘనంగా ముగిశాయి. బాలుర చాంపియన్‌షిప్‌ను తెలంగాణ జట్టు, బాలికల చాంపియన్‌షిప్‌ను తమిళనాడు సొంతం చేసుకున్నాయి. శనివారం ప్రారంభమైన పోటీల్లో 11 రాష్ట్రాలకు చెందిన 264 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.. ఫైనల్ పోటీల్లో బాలుర విభాగంలో తెలంగాణ, మహారాష్ట్ర జట్లు తలపడగా తెలంగాణ జట్టు విజయం సాధించింది. మహారాష్ట్ర ద్వితీయ స్థానంలో నిలిచింది. తమిళనాడు జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. బాలికల విభాగంలో తమిళనాడు, హర్యానా జట్లు తలపడగా మొదటి స్థానంలో తమిళనాడు, ద్వితీయ స్థానంలో హర్యానా నిలిచాయి. పుదుచ్చేరి తృతీయ స్థానంతో సరిపెట్టుకుంది. ఆయా జట్ల నడుమ ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచులు హోరాహోరీగా కొనసాగాయి. చివరిక్షణం వరకు గెలుపు నీదా నాదా అనేలా సాగాయి.

హుషారుగా పోటీలు..

ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన క్రీడాకారులతో బ్లాక్‌గ్రౌండ్ కళకళలాడింది. క్రీడాకారుల ఆటలతో అదిరిపోయింది. క్రీడల అనంతరం ఆయా రాష్ట్రాల క్రీడాకారులు చిరుజల్లుల నడుమ హుషారుగా నృత్యాలు చేశారు. వికారాబాద్, చుట్టు పక్క ప్రాంతాల ప్రజలు, క్రీడాకారులు, యువకులు పెద్ద సంఖ్యలో క్రీడలను తిలకించడానికి తరలివచ్చారు. వికారాబాద్ ప్రాంతం బాగుందని, ఇక్కడి వాతవారణం బాగా నచ్చిందని, పోటీలకు వచ్చి ఎంజాయ్ చేశామని క్రీడాకారులు తెలిపారు.

అంతర్జాతీయ స్థాయికి ఎదగాలి..

లగోరి టోర్నీలో విజేతలుగా నిలిచిన వారికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శేరి నర్సింగ్‌రావు, మాజీమంత్రి చంద్రశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రహ్లాద్‌రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజు, యంగ్‌లీడర్స్ అధ్యక్షుడు ఫైలట్ రోహిత్ రెడ్డి తదితరులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లగోరిలో పాల్గొన్న వారందరూ జాతీయ స్థాయికి ఎదిగి అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు. లగోరి పోటీలు చాలా ప్రాచీనమైన క్రీడ అని అన్నారు. యువకులు సన్మార్గంలో పయనించాలని పిలుపునిచ్చారు. దేశంలోని నలుమూలల నుంచి క్రీడాకారులు రావడం ఆనందించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు, రాష్ట్ర లగోరి ఫెడరేషన్ కార్యదర్శి నవీన్‌కుమార్, వికారాబాద్ ఎంపీడీఓ సత్తయ్య, రిటైర్డు డీఎస్పీ సాయికృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు వివేకనందారెడ్డి, ప్రధాన కార్యదర్శి వివేక్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, విజయభాస్కర్‌రెడ్డి, కేపీ రాజు, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి, సాయిచరన్‌రెడ్డి, ప్రవేట్ స్కూల్ యాజమాన్య ప్రతినిధులు నాగయ్య, శేఖర్ , లగోరి ఫెడరేషన్‌కు చెందిన ఆయా రాష్ట్రాల కార్యదర్శులు, జట్ల కోచ్‌లు, మేనేజర్లు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



పోటీలకు హాజరైన క్రీడాకారులు

తైక్వాండో బెల్టుల ప్రదానం



బెల్ట్‌లు అందుకున్న వారితో అతిథులు, మాస్టర్లు

కరన్‌కోట్(తాండూరు): తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యాన పట్టణంలోని వైట్‌ప్యాలెస్, తులసి గార్డెన్స్‌లో జరిగిన కరాటే పోటీల్లో సత్తాచాటిన 300 మంది క్రీడాకారులకు ఆదివారం బెల్టులు, ట్రోఫీలు ప్రదానం చేశారు. తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హన్మంతు, సెక్రెటరీ సుధీర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సునీతాసంపత్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజుగౌడ్, కాంగ్రెస్ నాయకులు నరేష్ మల్కూడ్, యంగ్‌లీడర్స్ ఫౌండర్ మురళిగౌడ్, నిర్వాహకులు గోపాలకృష్ణ, రవి, నర్సింహులు, రాజు, అన్వర్, కోచ్‌లు రవికుమార్, బి.రాజు, శ్రీనివాస్, అశోక్, దినేష్ కుమార్, రాంచెందర్, లాలు ప్రసాద్, వెంకటేశ్, రవిందర్ ఉన్నారు.

ఆదర్శ పాఠశాలలో అడ్మిషన్లకు ఆహ్వానం

పెద్దేముల్(తాండూరు): పెద్దేముల్ మండలం గొట్లపల్లి సమీపంలోని తెలంగాణ ఆదర్శ గురుకుల పాఠశాలలో 9వ వరగతి, ఇంటర్మీడియెట్ మెదటి సంవత్సరంలో చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఒరిజనల్ టీసీ, బోనాఫైడ్ తప్పనిసరిగా జత చేయాలని సూచించారు.

కోట్‌పల్లికి పర్యాటక కళ

ధారూర్ మండల పరిధిలోని కోట్‌పల్లి ప్రాజెక్టు ఆదివారం పర్యాటకులతో కళకళలాడింది. హైదరాబాద్‌తో పాటు జిల్లా నుంచి తరలి వచ్చిన యువతీయువకులు ఉల్లాసంగా గడిపారు. ప్రాజెక్టు నీటిలో ఈత కొట్టారు. ఫొటోలు దిగుతూ.. సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేశారు. చాలా మంది బోటింగ్ చేసేందుకు ఆసక్తి చూపారు. కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన వారు ఇక్కడే వంటలు చేసుకుని సహపంక్తి భోజనాలు చేశారు. సమస్యలు, కష్టాలన్నీ మరిచి ఆడిపాడారు. సాయంత్రం వేళలో ఇళ్లకు పయనమయ్యారు.

– ధారూరు(వికారాబాద్):



ప్రాజెక్టు నీటిలో చిన్నారి



ప్రాజెక్టు ఒడ్డున ఫొటోలు దిగుతున్న పర్యాటకులు



కెమెరాతో ఫొటో తీస్తున్న యువతి



సెల్ఫీ తీసుకుంటున్న యువతీయవకులు, చిన్నారులు



సహపంక్తి భోజనాలు చేస్తున్న టూరిస్టులు

హలో సాక్షి..
కొడంగల్: 83411 80656
కొడంగల్ రూరల్: 949401 6488
బొంరాస్‌పేట: 9491493147
దౌల్తాబాద్: 97056 20780
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

కంకర తేలిన రోడ్డు



బొంరాస్‌పేట: నాందార్‌పూర్ పంచాయతీ పరిధిలోని బోడబం డతండా రోడ్డు కంకరతేలి నడవడానికి వీలులేని పరిస్థితి ఏర్ప డింది. మరమ్మతు పనులు చేపట్టాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94940 18280

దిగుబడిపై దిగాలు

- భారీగా తగ్గిన పెసర పంట దిగుబడి
- పెట్టుబడి మిగలని పరిస్థితి
- ఆందోళనలో పెసర రైతులు
- తీవ్ర ప్రభావం చూపిన వర్షాభావం



పెసర నూర్పిడి పనులు చేస్తున్న రైతులు

బొంరాస్‌పేట: ఈ ఏడాది ఖరీఫ్‌లో పెసర పంట చేతికొ చ్చింది. దిగుబడి మాత్రం పెట్టుబడి మిగుల్చని పరిస్థితి ఏర్పడింది. దీంతో పెసర సాగు చేసిన రైతు ఖరీఫ్ పంటలపై పెట్టుకున్న ఆశలు అడియాశల య్యాయి. మండలంలో రెండు వేల హెక్టార్లలో పెసర పంట సాగుచేయగా సకాలంలో వర్షాలు కురవకపోవ డంతో దిగుబడి 30శాతానికి పడిపోయింది.

ఎకరాకు ఒకబస్తా దిగుబడి

మండలంలో వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో పెసర పంట దిగుబడిపై ప్రభావం చూపింది. నిరుడు కాలం కలిసిరావడంతో ఎకరాకు పెసర 4 క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చింది. ప్రస్తుతం ఎకరాకు ఒక క్విం టాలు లేదా క్వింటాలున్నర మాత్రమే వస్తోంది. దీం తో రైతులు పెట్టుబడికే పరిపోయిందని మిగులుబా టులేని వ్యవసాయం దండగని నిరాశలో మునిగారు.

పెరగని మార్కెట్ ధరలు

సాధారణంగా దిగుబడి తగ్గినప్పుడు మార్కెట్‌లో ధరలు పెరుగుతాయి. కానీ నిరుడు పెసర క్వింటాలుకు రూ.6వేల నుంచి రూ.6వేల 8వందల దాకా మార్కెట్‌లో ధర పలికిందని రైతులు అంటున్నారు. పంట దిగుబడి తక్కువ ఉన్న ప్రస్తుత పరిస్థితిలో రూ.4వేలు మాత్రమే పలు కుతోందని వాపోతున్నారు. సమీపంలోని పరిగి, తాండూరు వ్యవసాయ మార్కెట్లలో ధరలు పెరుగుతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

న్యూస్ బాక్స్

రక్త గ్రూపు నిర్ధారణ కార్డుల అందజేత



చిల్ముల్‌మైలారంలో యంగ్ లీడర్స్ రక్త పరీక్షల శిబిరం

బొంరాస్‌పేట : మండలంలోని చిల్ముల్‌మైలారంలో యంగ్‌లీడర్స్ ఆధ్వ ర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ అలివేలమ్మ ప్రారంభించి మాట్లాడారు. రక్త పరీక్షలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిబిరంలో 130 మంది రక్త పరీక్షలు చేసుకు న్నారు. రక్త పరీక్షల గ్రూపుల నిర్ధారణ కార్డులను అందజేశారు. కార్యక్ర మంలో టీఆర్‌ఎస్ నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, యంగ్ లీడర్స్ మండల కో–ఆర్డినేటర్ నరేందర్‌సాగర్ పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



మాట్లాడుతున్న నాయకుడు రామచంద్రయ్య

దౌల్తాబాద్: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పేదలు లబ్ధి పొందేలా చూడాలని బీజేపీ మండల ఇన్‌చార్జి రామచం ద్రయ్య సూచించారు. మండల కేంద్రంలో ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు. ఎన్ని కల ముందు ఇచ్చిన హామీలను టీఆర్‌ఎస్ ప్రభుత్వం నెరవేర్చడంలేదని, కేజీ టు పీజీ ఉచిత విద్య, మూడెకరాల భూ పంపిణీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఏమ య్యాయని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ అవన్నీ మర్చిపో యారని తెలిపారు. ప్రతి పార్టీకి ఒక పత్రిక ఉండగా తమ పార్టీకి మాత్రం సోషల్ మీడియానే పెద్ద మీడియా అని పేర్కొన్నారు. పార్టీని బలోపేతం చేసి వచ్చే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని సూచిం చారు. కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్‌మోర్చ అధికార ప్రతి నిధి కూర వెంకటయ్య, నాయకులు రవీందర్‌నాయక్, మదన్, చంద్రప్ప, నర్సిములు, సతీశ్, మోహన్‌రెడ్డి, రాములు తదితరులున్నారు.

లోకల్ వాయిస్


సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేపట్టాలి



బొంరాస్‌పేట: కొత్తగా మంజూరైన బాపల్లిలో సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. ప్రహరీగోడ నిర్మించి పనులు అర్ధాంతరంగా నిలిపివే శారు. ఎకరం భూమి విరాళంగా ఇచ్చినా పనుల విషయంలో అధికారులు పట్టిం చుకోవడం లేదు.

– మోత్యానాయక్, బాపల్లి సర్పంచ్ బొంరాస్‌పేట

శిక్షణ కళాశాలలు ఏర్పాటు చేయాలి



బొంరాస్‌పేట: కొడం గల్ ప్రాంతంలో విద్యా ర్థులకు ఎలాంటి శిక్షణ కళాశాలలు లేవు. దీంతో విద్యార్థులు వృత్తిపరమైన శిక్షణ లకు దూరమవుతున్నారు. వికారాబాద్, పరిగి, తాండూరు, మహబూబ్‌నగర్‌లకు వెళ్లి పెద్దమొత్తంలో ఖర్చులు చేసుకొని శిక్షణ పొందుతున్నారు.

– వెంకటయ్య, చిల్ముల్‌మైలారం, బొంరాస్‌పేట

రాజీవ్‌గాంధీకి కాంగ్రెస్ ఘన నివాళి



కొడంగల్ : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆది వారం ఘనంగా నివాళులర్పించారు. కొడంగల్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో రాజీవ్ చిత్రప టానికి నివాళులర్పించిన అనంతరం యువజన కాంగ్రెస్ పార్టీ తాలూకా అధ్యక్షుడు కృష్ణంరాజు మాట్లాడారు. దేశానికి రాజీవ్‌గాంధీ ఎనలేని సేవలు చేశారని గుర్తు చేశారు. ఆయన హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని చెప్పారు. నెహ్రూ కుటుంబానికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఘనత తమ పార్టీకే దక్కిందన్నారు. అంతకుముందు అంబేడ్కర్ విగ్రహానికి కూడా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకుడు భీంరాజ్ తదితరులు పాల్గొన్నారు.



నిరంజన మఠంలో ప్రత్యేక పూజలు

కొడంగల్ రూరల్ : మండల కేంద్రంలోని నిరంజనమఠంలో శ్రావణమాసం సందర్భంగా నిత్య రుద్రాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జగద్గురు సిద్ధలింగ మహాస్వామి శివయోగ మౌనానుష్ఠానలో భాగంగా మన దీక్షను చేస్తున్నారు. ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు ఆధ్యాత్మిక ప్రవచనములు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. 22వ తేదీ మంగళవారం వరకు కొనసాగే కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని కోరారు.

ప్రజా సమస్యలపై పోరాటం

కరన్‌కోట్: టీఆర్‌ఎస్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని యువజన కాంగ్రెస్ తాండూరు మండల అధ్యక్షుడు బోయ అశోక్ అన్నారు. కరన్ కోట్ గ్రామంలో ఆదివారం ఆయన యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.



రిక్షాలు నిరుపయోగం..

బొంరాస్‌పేట: స్వచ్ఛ గ్రామాల కోసం గ్రామ పంచాయతీలకు పంపిణీ చేసిన చెత్త ఏరివేత రిక్షాబండ్లు నిరుపయోగం పడి ఉన్నాయి. వాటిని విని యోగించకపోవడంతో ఒక మూలకు చేరాయి. పారిశుద్ధ్య పనులు చేయడానికి అందించిన వాటిని అలా పడేయడంపై విమర్శలు వస్తున్నాయి.

ఆగిన నిర్మాణాలు

- తీవ్రంగా ఇసుక కొరత
- పెరిగిన నిర్మాణ సామగ్రి ధరలు
- ఆందోళనలో నిర్మాణదారులు

కొడంగల్ :

ఇసుక కొరతతో కొడంగల్ నియోజకవర్గంలో నిర్మాణాలు ఆగిపోయాయి. అధికారుల నుంచి అనుమతి లేకపోవడంతో కొత్తగా ఇళ్లను నిర్మించుకుంటున్న యజమానులు ఇబ్బంది పడుతున్నారు. కరీంనగర్ పేరుతో వస్తున్న ఇసుక నాసిరకంగా ఉందని యజమానులు ఆరోపిస్తున్నారు. ఫిల్టర్ ఇసుకను తెచ్చి అధిక ధరకు విక్రయిస్తున్నారని వాపోతున్నారు.





ఓ దుకాణంలో సిమెంట్ బస్తాలు, స్టీలు కొనుగోలు చేస్తున్న ప్రజలు

తగ్గిన సిమెంట్.. పెరిగిన స్టీల్ ధరలు

గతంలో సిమెంట్ బస్తా రేట్లు తగ్గుముఖం పట్టాయి. సిమెంట్ ధర తగ్గినా ప్రతిసారీ స్టీల్ రేటు పెరుగుతోందని వ్యాపారులు అంటున్నారు. స్టీల్ క్వింటాల్‌కు రూ.3,950 వరకు ఉంది. గతంలో రూ.3,500 ఉన్న స్టీల్ ధర ఇప్పుడు 400కు పైగా పెరిగింది. దీంతో కొత్తగా ఇంటి నిర్మాణం చేపట్టిన యజమానులు ఆందోళన చెందుతున్నారు. స్టీల్ ధరలు పెరగడంతో నిర్మాణ వ్యయం అదనంగా ఖర్చవుతోందని వాపోతున్నారు. చిరుద్యోగులు, చిన్నపాటి వ్యాపారులు, అసంఘటిత కార్మికులకు సొంతింటి కల అందని ద్రాక్షగా మారుతోంది. ఒక్క ట్రాక్టర్ ఇసుకను కొడంగల్‌లో రూ.4వేలకు విక్రయిస్తున్నారు. ఇంటి నిర్మాణానికి వినియోగించే స్టీల్, సిమెంట్, కంకర, ఇసుక ధరలు సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నాయి. ధరలను నియంత్రించాలని ప్రజలు కోరుతున్నారు.

నిర్మాణ వ్యయం పైపైకి



నిర్మాణ పనులు చేసుకుందామంటే ఇసుక లేదు. నిర్మాణ సామగ్రికి ఉపయోగించే స్టీల్ ధర పెరిగింది. గతం కంటే సిమెంట్ ధర కొంతమేర తగ్గినా ఇసుక ధర మరింత పెరిగింది. రూ.4 వేలు ఇస్తామన్నా ఇసుక దొరకడం లేదు. రోజు రోజుకూ ఇంటి నిర్మాణ వ్యయం పెరుగుతోంది.

– పూరి మధు, కొడంగల్

Zone Guide

వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్ష



బొంరాస్‌పేట : చౌదర్‌పల్లిలో పరీక్ష రాస్తున్న అభ్యర్థులు

బొంరాస్‌పేట : మండలంలోని సాక్షరభారత్ కేంద్రాల్లో ఆదివారం వయోజనులకు ఎన్ఐఓఎస్ పరీక్షలు జరిగాయి. చౌదర్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, రేగడిమైలారం, బొంరాస్‌పేట తదితర గ్రామాల్లో సాక్షరభారత్ మండల కో–ఆర్డినేటర్ హన్మయ్య కేంద్రాలను సందర్శించారు. పరీక్షల నిర్వహణను తనిఖీ చేశారు. వయోజనుల అక్షరాస్యత కోసం సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఎన్ఐఓఎస్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి 20 మంది అభ్యాసకుల చొప్పున ఎంపిక చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాబయ్య, ఉప సర్పంచ్ శేరి నారాయణరెడ్డి, సాక్షర భారత్ వీసీఓలు యాదయ్య, కవిత ఉన్నారు.

దౌల్తాబాద్: మండలంలో సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం వయోజనులకు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఎన్ఐఓఎస్ అర్హత పరీక్ష నిర్వహించారు. మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీల్లో 200 మందిలో 161 మంది పరీక్షలు రాసినట్లు కో–ఆర్డినేటర్ వెంకటేశ్ తెలిపారు. ఈ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారు పదోతరగతికి పరీక్ష రాయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.



ఎన్ఐఓఎస్ పరీక్ష రాస్తున్న వయోజనులు

బొంరాస్‌పేట సర్పంచ్‌ల సమాచారం

పేరు	గ్రామం	సెల్‌నంబర్
వెంకటయ్యగౌడ్	గౌరారం	9440261112
కిష్టమ్మ	చౌదర్‌పల్లి	9676137859
అలవేలమ్మ	చిల్మల్‌మైలారం	9441833908
బసప్ప	లగచర్ల	9866820473
బాబయ్య	నాగిరెడ్డిపల్లి	9949314734
మోత్యానాయక్	బాపల్లి	9949315749
సునీత	మదన్‌పల్లి	9550231440
వెంకట్‌రెడ్డి	ఎన్కెపల్లి	9951383116
బాలమ్మ	కొత్తూరు	9494884405
అనంతయ్య	బురాన్‌పూర్	9885810597
బసమ్మ	వడిచర్ల	9346494188
లక్ష్మీబాయి	ఏర్పుమళ్ల	9849773729
సోమ్‌నాథ్	దుద్యాల	8978740965
శ్రీశైలం	నాందార్‌పూర్	9177703435
కమలమ్మ	మహంతీపూర్	9676889394
నర్సమ్మ	దుప్‌చర్ల	8142972667
లక్ష్మి	తుంకిమెట్ల	9951435565
లక్ష్మి	లింగన్‌పల్లి	8790656139
బాలమణి	హంసాన్‌పల్లి	7893893009

రెవెన్యూ రికార్డుల పరిశీలన ప్రారంభం



మెట్లకుంటలో సర్వే చేస్తున్న రవీందర్‌రెడ్డి

బొంరాస్‌పేట : రెవెన్యూ రికార్డుల తనిఖీలు ఆదివారం వీఆర్‌ఓలు ప్రారంభించారు. మండలంలోని మెట్లకుంటలో వీఆర్‌ఓల సంఘం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి ఇంటింటి సర్వే చేశారు. రైతుల భూముల వివరాలను సేకరించారు. పట్టా పాస్ పుస్తకాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. భూ సమస్యలు, రెవెన్యూ రికార్డుల పొరపాట్లను సరిచేసేందుకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సిబ్బందికి సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో శ్రావణమాస పూజలు

బొంరాస్‌పేట : మండలంలోని నాగిరెడ్డిపల్లి పరమేశ్వర, దుద్యాల శివారులోని రాజమూరి హనుమాన్ ఆలయాల్లో శ్రావణ మాస పూజలు భక్తిశ్రద్ధలతో ఆదివారం జరిగాయి. పరమేశ్వర ఆలయంలో సహస్రబిల్వార్చన పూజారి శాంతకుమార్ ఆధ్వర్యంలో జరిగాయి. రేగడిమైలారం, నాగిరెడ్డిపల్లి, కొత్తూరు తదితర గ్రామాల వీరశైవులు పాల్గొన్నారు. అభిషేకం, మధ్యాహ్నం సామూహిక యజ్ఞాలు, అన్నదానం చేశారు. దుద్యాల రాజమూరి హనుమాన్ ఆలయంలో భజన సంకీర్తనలు, పూజలు, అన్నదానం కొనసాగాయి.

కొడంగల్ : శ్రావణ మాసం ముగింపు సందర్భంగా పట్టణంలోని పలు ఆలయాల్లో ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. అరిగె గేరిలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఆంజనేయుడికి ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో అరిగె ఓంప్రకాశ్, నారాయణ, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. మాస శివరాత్రి సందర్భంగా మహాదేవుడి ఆలయంలో భక్తులు రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. అర్చకుడు గడ్డం రాచయ్య పూజలు నిర్వహించారు.



కొడంగల్: ఆంజనేయస్వామి ఆలయంలో అన్నదానం



బొంరాస్‌పేట : నాగిరెడ్డిపల్లిలో వీరశైవుల పూజలు



నీరు ఇలా.. తాగేదెలా?



పై ఫొటోలో కనిపిస్తున్న వాటర్‌బాటిల్‌లో తోక పురుగులు కనిపిస్తున్నాయి. చిగురాల్‌పల్లికి సరఫరా చేసిన నీరు ఇలా రోజూ కలుషితమై వస్తున్నది. లీకేజీలు, బ్లీచింగ్ పౌడర్ కలపకపోవటంవల్లే తాగునీటిలో పురుగులు వస్తున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు. అధికారులు స్పందించి స్వచ్ఛమైన నీరు సరఫరా అయ్యేలా చూడాలని వారు కోరుతున్నారు. -పరిగి

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 90102 99041

నిన్న దిగులు.. నేడు గుబులు

పప్పు ధాన్యాలకు వానగండం

- నిన్నటివరకూ వర్షాభావం.. నేడు వరుణుడి భయం
- పెసర కాయ పచ్చిదే తెంపుతున్న రైతులు
- గణనీయంగా తగ్గిన దిగుబడి
- పంటచేతికి వచ్చేవేళ ఆందోళన

పరిగి: పప్పు ధాన్యాలకు వరుణగండం పట్టుకుంది. ఇప్పటి వరకు వర్షాభావ పరిస్థితులతో ఆందోళనకు గురైన రైతులు ఇప్పుడు వర్ష సూచనలకు భయపడుతున్నారు. ప్రస్తుతం పప్పు దినుసు పంటలైన పెసర, మినుము, బొబ్బర్లు చేతికి వచ్చాయి. పంట చేతి కొచ్చే సమయంలో వరుణ సూచనలు కనిపిస్తుండటం ఆందోళనకు గురిచేస్తున్నది. కాస్త వర్షం కురిసినా మొక్కలపైనే మొలకెత్తి పంటలు పాడై పోతాయి. కాస్త తడిసినా.. నల్లబడుతాయి. దీంతో పంట చేతి కొచ్చే సమయంలో ఏమవుతుందా? అని ఆందోళన చెందుతున్నారు. కొందరు రైతులు పంట పూర్తిగా కాకున్నా.. పచ్చికాయనే తెంపి ఇళ్లకు తెచ్చుకుంటున్నారు. ఈసారి నెలకొన్న వార్షాభావ పరిస్థితులతో దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయి. వర్షాలు సక్రమంగా కురవకపోవటంతో పంట చేతికొచ్చేవేళ ఎండుముఖం పట్టింది. దీంతో పంటను తొందరగానే ఇంటికి తెచ్చుకుంటున్నారు.

తగ్గిన దిగుబడి...

గతంలో పెసర్లు ఎకరానికి ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చేవి. ఈసారి అనుకూల వర్షపాతం లేక ఎకరానికి రెండు క్వింటాళ్ల మేర దిగుబడి వచ్చింది. కొన్నిచోట్ల మరింత తగ్గిందని రైతులు పేర్కొంటున్నారు. పరిగి నియోజకవర్గంలో 600 ఎకరాల్లో పెసర పంట సాగు చేయగా బొబ్బర్ల పంట 200 ఎకరాల వరకు సాగు చేశారు. ప్రస్తుత ముమ్మరంగా నూర్పిళ్లు జరుగుతున్న తరుణంలో వర్షాలు కురవటం ఆందోళనకు గురిచేస్తోంది. వర్షాలు కురిస్తే పెసర్లు పొలాల్లోనే మొలకెత్తి పాడవుతాయని రైతులు చెబుతున్నారు...

తగ్గుతున్న సాగువిస్తీర్ణం

మారుతున్న వాతావరణ పరిస్థితులతో పప్పుదినుసులు, ప్రధానంగా పెసర పంట సాగు విస్తీర్ణం రోజురోజుకు తగ్గుతోంది. ధరలు బాగుంటే దిగుబడులు లేకపోవటం, దిగుబడులు బాగుంటే ధరలు ఆశాజనకంగా లేకపోవటం వంటి పరిస్థితులు ప్రతి సారి రైతులకు ఎదురవుతున్నాయి. దీంతో పప్పుదినుసుల పంటలు పండించేందుకు అంతగా ఆసక్తి చూపటంలేదు. కొన్ని సంవత్సరాలుగా పప్పు దినుసుల సాగు గణనీయంగా తగ్గుతోంది. 10 సంవత్సరాల క్రితం నాలుగు నుంచి ఐదు వేల ఎకరాల్లో పెసర పంట సాగుచేసే వారు. ప్రస్తుతం 500 ఎకరాల నుంచి 600 ఎకరాల్లో మాత్రమే పంట సాగవుతోంది. పప్పు దినుసులు, చిరుధాన్యాల విషయంలో రైతులను ప్రోత్సహించకపోతే సాగువిస్తీర్ణం మరింత తగ్గే ప్రమాదం ఉంది.



పరిగి మండలంలో పెసరకాయను పచ్చిదే తెంపుతున్న దృశ్యం

న్యూస్ బాక్స్

ఘనంగా మల్లన్న జాతర



ఊరేగింపుగా బోనాలతో దేవాలయానికి వస్తున్న మహిళలు, గ్రామపెద్దలు ఇన్‌సెట్‌లో.. దేవాలయం చుట్టూ తిరుగుతున్న భక్తులు

కుల్కచర్ల: మండల పరిధిలోని ఇప్పాయిపల్లిలో ఆదివారం మల్లన్న జాతర ఘనంగా జరిగింది. ప్రతి శ్రావణమాసం చివరి ఆదివారం స్వామి వారికి బోనాలు నిర్వహించడం ఆనవాయితీ. ఇప్పాయిపల్లి, రాంపూర్ గ్రామాల ప్రజలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి దేవాలయం చుట్టూ తిరిగి మల్లన్నకు మొక్కలు తీర్చుకున్నారు. గ్రామ సర్పంచ్ నర్సిములు, ఎంపీటీసీ సంధ్య ఏర్పాట్లను పర్యవేక్షించారు.

23 నుంచి దిర్సంపల్లిలో ఖోఖో టోర్నమెంట్

దోమ: దిర్సంపల్లిలో ఈ నెల 23 నుంచి తాలూకా స్థాయి ఖోఖో టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్టు ప్రధానోపాధ్యాయుడు యాదగిరి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ పెద్దల, యువజన సంఘాల సహకారంతో తాలూకా అండర్ 14 బాలబాలికల టోర్నమెంట్‌తో పాటు సెలక్షన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

యువతకు రాజీవ్ ఆదర్శం

- ఘనంగా జయంతి వేడుకలు

పరిగి: దేశం సాధించిన సాంకేతిక ప్రగతి రాజీవ్ గాంధీ చలవేనని కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చందర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధానకార్యదర్శి మైపాల్ అన్నారు. ఆదివారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు పరిగిలోని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడుతూ రాజీవ్‌గాంధీ ఆలోచన విధానంతోనే నేడు సాంకేతిక విప్లవంలో భారత్ శరవేగంగా దూసుకు పోతుందన్నారు. స్థానిక సంస్థల బలోపేతానికి ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ తరం రాజకీయ నాయకులు ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని రాజీవ్‌గాంధీ ఆచరణలో పెట్టారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న నర్సింహులు, కృష్ణ, ఆంజనేయులు, సర్వర్, అక్బర్, జగన్ మహేమూద్, మీర్జా పాల్గొన్నారు.



రాజీవ్ గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పంటలను ధ్వంసం చేస్తున్న అడవి పందులు

కుల్కచర్ల: అడవి పందులతో పంటలు సర్వనాశనం అవుతున్నాయని, వాటి నుంచి కాపాడాలని మండల రైతులు కోరుతున్నారు. అసలే వర్షాలు లేక వేసిన పంటలు ఎండిపోతున్నాయి. అక్కడక్కడా నీటి ఆధారంగా పంటలు పండిస్తుంటే.. అడవిపందుల బెడద పట్టుకుంది. రెండు మూడు రోజులుగా తుంపర కురుస్తుండటంతో అడవిపందులు మొక్కజొన్న పంటలపై పడి నాశనం చేస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శనివారం రాత్రి కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన లక్ష్మయ్య, రాములు, చెన్నయ్య, అంజిలయ్య పొలాలపై గుంపులు , గుంపులుగా వచ్చి పంటలను నాశనం చేశాయి. అటవీ శాఖ అధికారులు పంటలను రక్షించాలని రైతులు కోరుతున్నారు.



కుల్కచర్లలో అడవిపందుల దాడికి ధ్వంసమైన మొక్కజొన్న పంటలో దిగాలుగా కూర్చున్న రైతు

లోకల్ వాయిస్

ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయాలి



ప్రతి సంవత్సరం హరితహారంలో మొక్కలు నాటుతూనే ఉన్నాం. వాటికి రక్షణ లేక ఎక్కువ శాతం మేకలకు ఆహారమవుతున్నాయి. రక్షణ లేకపోతే ఎన్ని నిధులు వెచ్చించినా ప్రయోజనం ఉండదు. వాటికి ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేసే దిశగా అధికారులు దృష్టి సారించాలి.

- ముకుంద అశోక్, పరిగి

అటెండర్లను నియమించాలి



పాఠశాలలకు అన్ని రకాల వసతులు సమకూరుస్తున్న సర్కారు.. అటెండర్లను మాత్రం నియమించటంలో శ్రద్ధచూపడంలేదు. చాలా పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులే పనులు చేయాల్సి వస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లను నియమించాలి..

- లక్ష్మణ్ నాయక్, టీజీయూఎస్, జిల్లా అధ్యక్షుడు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



నేనే మంత్రి.. నేనే రాజు సాయికృష్ణ 70 ఎంఎం (పరిగి) 11.15, 2.15, 6.30, 9.30

జయ జానకి నాయక: శారద 70 ఎంఎం ఏ/సీ డీలక్స్ (పరిగి) 11.15,
2.15, 6.30, 9.30

ఫిదా:
భవాని 70 ఎంఎం(పరిగి) 11.15, 2.15, 6.30, 9.30
సెల్ 9666949797

పాంబండ.. అభివృద్ధే ఎజెండా

- కల్యాణ మంటపం, వసతి గదుల నిర్మాణం కోసం కృషి
- ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి వెల్లడి



పాంబండపైన నాయకులతో కలిసి స్థల పరిశీలన చేస్తున్న రామ్మోహన్‌రెడ్డి



ఇల్లు కాలిపోయిన బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

కుల్కచర్ల: పరిగి నియోజకవర్గంలో అత్యంత ప్రాధాన్యత కల్గిన ప్రముఖ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు పరిగి శాసన సభ్యుడు రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. ఆదివారం పార్టీ నాయకులతో కలిసి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఆదివారం ప్రారంభమైన పాంబండ జాతర లోనూ పర్యటించారు. పాంబండపై త్వరలో కల్యాణ మండపం, భక్తులు ఉండటానికి వసతి కోసం గదుల నిర్మాణం చేపడతామన్నారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. అ తరువాత కుల్కచర్లలో రెండు రోజుల క్రితం ప్రభావతి అనే మహిళ ఇల్లు కాలిపోవడంతో.. ఆమె ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. డబ్బులతో పాటు వంట సామగ్రి, దుస్తులు, దుప్పట్లు, సురుకులు అందించారు. అనంతరం కుల్కచర్ల, చాపలగూడెం మధ్యలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్‌ను ఆయన ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని సూచించారు. అలాగే మక్త వెంకటాపూర్‌లో పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బీంరెడ్డి, అసైన్‌మెంట్ కమిటీ సభ్యుడు భరత్‌కుమార్, మాజీ ఎంపీపీ అంజిలయ్యగౌడ్, సేరి రాంరెడ్డి, కనకం మొగులయ్య, రవినాయక్, నర్సింహనాయక్, ఆనంద్, ప్రేమ్ ప్రకాశ్‌రెడ్డి, వెంకట్‌రాములు, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్



శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల అలంకరణ

వైభవంగా కల్యాణం

బంట్వారం(కోట్‌పల్లి): శ్రావణమాసం చివరి రోజు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. కోట్‌పల్లిలోని శివాలయంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం, వినాయక, లక్ష్మీ, గౌరి పూజలతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. స్థానిక భజన మండలి వారు శివ నామ స్మరణతో తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అనంతగిరి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. ఈమేరకు పీఆర్‌టీయూ మండల సర్వ సభ్య సమావేశాన్ని వికారాబాద్‌లోని క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, ఎంపీడీఓ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షులుగా బాబ్యా నాయక్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సువర్ణ, కార్యదర్శిగా అపర్ణ ఎన్నికయ్యారు.

ముదిరాజ్ యువసేన కార్యవర్గం ఎన్నిక




ముదిరాజ్ యువసేన మండల అధ్యక్షుడు అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బాబు

పరిగి: ముదిరాజ్ యువసేన పరిగి మండల అధ్యక్షుడిగా కె.అనిల్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పరిగిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం పరిగి మండల కమిటీని ఎంపిక చేశారు. ముదిరాజ్ యువసేన పరిగి మండల ప్రధాన కార్యదర్శిగా బి.బాబు, గౌరవ అధ్యక్షులుగా పి.మాణిక్యం(మిట్టకోడూర్), రాములు(మాదారం), ఉపాధ్యక్షులుగా రవికుమార్(ఇబ్రహింపూర్), రాంచంద్రయ్య(మిట్టకోడూర్), ఆంజనేయులు(రాఘవాపూర్), నర్సింహులు(రూప్‌కాన్‌పేట్), శ్రీనివాస్(మల్కాపూర్), రమేష్(పరిగి), మొగులయ్య(ఖుదావంద్‌పూర్), నాగరాజు(పరిగి), కాశీనాథ్(రూప్‌ఖాన్‌పేట్), వెంకట్‌రాంలు(రుక్కుంపల్లి) ఎన్నుకున్నారు. కార్యదర్శులుగా వెంకటేష్(మాధారం), పండరి (రూప్‌ఖాన్‌పేట్), శ్రీనివాస్(చిట్యాల్), బాల్‌రాజ్(నర్సయ్యగూడ), శ్రీకాంత్(పరిగి), చంద్రశేఖర్(సయ్యద్‌పల్లి), సంతోష్(పరిగి), బాబయ్య(మిట్టకోడూర్), శేఖర్(ఇబ్రహింపూర్), నరేష్‌కుమార్(ఖుదావంద్‌పూర్), శివ(రుక్కుంపల్లి), మీడియా కన్వీనర్‌గా పర్షమోని బాబయ్య(పరిగి), క్రీడావిభాగం కన్వినర్‌గా బి.శ్రీనివాస్(పరిగి), సలహా సంఘం సభ్యులుగా లక్ష్మయ్య(పరిగి), నాగేశ్వర్, మాణిక్యం(మిట్టకోడూర్), శ్రీనివాస్(పరిగి), పి. వెంకటేష్(పరిగి)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నాగసాన్‌పల్లికి వంతెన నిర్మించాలి



బంట్వారం(కోట్‌పల్లి): పంచాయతీరాజ్ రోడ్డుకు వంతెన (బ్రిడ్జి) లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్‌పల్లి మండలంలోని నాగసాన్‌పల్లి పీఆర్ రోడ్డు మధ్యలో పెద్దవాగు ఉంది. వర్షాలు కురిస్తే ఈ వాగు పారుతుంది. వాగు దాటలేక గ్రామస్తులు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోవాల్సి వస్తోందని వాపోతున్నారు. పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజీవరావు స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య జటిలం



బీజేఆర్ చౌరస్తాలో హెవీ వెయిట్‌తో లారీ

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వాహనాల రాక భారీగా పెరిగింది. ప్రధాన రోడ్లలో ట్రాఫి క్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమ స్య ఇలా ఉండగానే తాండూరు నుంచి భారీ వాహనాలు, హేవీ వెయిట్ వాహనాలు నేరుగా పట్టణంలోకి వస్తుండడంతో సమస్య మరింత తీవ్రమైంది. తాండూరు నుంచి నాపరాతి, సుద్ద, సిమెంట్ లారీలు రోజుకు వందల కొద్ది హైదరాబాద్, సంగారెడ్డికి వెళ్తుంటాయి.

తాండూరు నుంచి వచ్చే హేవీ వెయిట్ వాహనాలన్ని ధారూరు మండలం కేరెళ్లి గ్రామం వద్ద నుంచి మళ్లీ బుగ్గరామేశ్వరం మీదుగా మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లిలో కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ మీదుగా వికారాబాద్‌లోని బీజేఆర్ చౌరస్తాకు చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్, సంగారెడ్డి వైపు మళ్లి పోతుంటాయి. మూడేళ్లుగా పట్టణంలో వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో భారీ, హెవీ వెయిట్ వాహనాలను పోలీసులు దారి మళ్లిస్తున్నారు. రాజీవ్ గృహకల్ప పక్కనుంచి రిక్షా కాలనీ మీదు గా వికారాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాకు వాహనాలు చేరుకునేలా చర్య లు తీసుకున్నారు. గృహకల్ప వద్ద ఓ చెక్ పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను పట్టణంలోకి రాకుండా దారిమళ్లించారు. రో డ్డు నిర్మా ణం పనులు ముందుకు సాగకపోవడంతో ట్రాఫిక్ సమస్య మొదటికొచ్చింది.

అధికారుల ఫోన్ నంబర్లు

కుల్కచర్ల మండల అధికారులు

పేరు	హోదా	ఫోన్ నంబర్
శ్రీనివాస్ శంకర్	తహసీల్దార్	7995061187
సురేశ్‌బాబు	ఎంపీడీఓ	9000234966
చంద్రకాంత్	ఎస్‌ఐ	9440627265
మల్లికార్జున్	ఉపాధిహామీ ఏపీఓ	7095513017
శోభ	ఐకేపీ ఏపీఓ	8978388551
మణికూమార్	పీఆర్ ఏఈ	9493921038
నర్సింహులు	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9441228694
ప్రవీణ్	ఐబీ ఏఈ	9703827672
రవిచంద్ర	ట్రాన్స్‌కో ఏఈ	9440813087
పాండు	వ్యవసాయాధికారి	7288894663
లక్ష్మీప్రసన్న	ఏఈఓ	8008074932
అబీబ్ అహ్మద్	మండల విద్యాధికారి	9441166086
మహేశ్	ఏఈ ఆర్‌అండ్ బీ	8333990091
చంద్రయ్య	ఉద్యాన విస్తరణాధికారి	9618695562
మురళీకృష్ణ	ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు	9676484806
ప్రమీల	పశువైద్యాధికారి	



హలో సాక్షి..
తాండూరు: 99852 23745
తాండూరు టౌన్: 98499 00764
తాండూరు రూరల్: 99088 48267
యాలాల: 90102 04587
పెద్దేముల్: 94900 13213
బషీరాబాద్: 95504 41338
కరన్‌కోట్: 81256 59372
మీ ప్రాంతంలో సమస్యలున్నాయా? అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదా? స్థానికంగా జరిగే చిన్న, చిన్న అంశాలు, వివిధ కార్యక్రమాలు ప్రచురణకు నోచుకోవడం లేదా? అయితే మా దృష్టికి తీసుకురండి.

కళ తప్పిన చెరువులు



నీరు లేక కళతప్పిన మంబాపూర్ చెరువు



వెలవెలబోతున్న రుక్మాపూర్ చెరువు



జనగాం కుంట దుస్థితి



బీడు భూమిని తలపిస్తున్న కందనెల్లి చెరువు

పెద్దేముల్:

మండలంలో చెరువులు, కుంటలు నీరు లేక కళ తప్పాయి. గత ఏడాది ఇదే సమయంలో భారీ వర్షాలకు నిండా నీళ్లతో కళకళలాడిన ఇవి ప్రస్తుతం వెలవెలబోతున్నాయి. పెద్దేముల్ మండలంలోని 30 రెవెన్యూ గ్రామాల్లో సుమారు 40 వరకు చెరువులు, కుంటలు ఉన్నాయి. గత ఏడాది తెలంగాణ ప్రభుత్వం సుమారు 20కి పైగా చెరువుల్లో మిషన్ కాకతీయ కింద కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. దీంతో ఆయా కుంటలు, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. కానీ సరైన వర్షాలు లేకపోవడంతో బీడు భూములను తలపిస్తున్నాయి. జూన్, జులై, ఆగస్టు మాసాల్లో కురిసే వర్షాలకు కనీసం సగం మేర చెరువులు నిండాలని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది వరుణ దేవుడు కరునించకపోవడంతో వ్యవసాయ బావులు, బోర్లలో నీళ్లు పూర్తిగా తగ్గాయి. దీంతో పంటలను కాపాడుకోవడం కూడా కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పెసర పంటలు వర్షాభావంతో 80శాతం మేర పాడయ్యాయని, మినుము కూడా ఇదే దారిలో ఉందని వాపోతున్నారు. ప్రస్తుతం కంది, పత్తి పంటలు పండితేనే బతికి బట్ట కడుతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా రైతుల పరిస్థితి మారడం లేదని కన్నీటి పర్యంతం అవుతున్నారు. ఇప్పటికైనా వర్షాలు కురవాలని పూజలు చేస్తున్నారు.

- పెద్దేముల్ మండలంలో తీవ్ర వర్షాభావం
- బీడు భూములను తలపిస్తున్న జలాశయాలు
- అడుగంటుతున్న బోరు బావులు
- ఆందోళనలో రైతులు



తాండూరు- జహీరాబాద్ ప్రధాన రహదారి బురదమయమై రాకపోకలకు ఇబ్బందిగా మారింది. రహదారి చిత్తడిగా ఉండటంతో ద్విచక్ర వాహదారులు అవస్థలు పడుతున్నారు. పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు. - తాండూరు:

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9985223745

zone guide

వయోజనులకు పరీక్షలు



పరీక్ష రాస్తున్న వయోజనులు

బషీరాబాద్: మండలంలోని సాక్షరభారత్ సెంటర్లలో విద్యాభ్యాసం చేస్తున్న వయోజనులకు ఆదివారం పరీక్షలు నిర్వహించారు. 320 మంది పరీక్షలు రాయగా.. వీరిలో 192 మంది పురుషులు, 128 మంది పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యాభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు.

నేడు రామలింగేశ్వరస్వామి జాతర

తాండూరు: మండల పరిధిలోని జినుగుర్తి శివారులో ఉన్న రామలింగేశ్వరస్వామి జాతరను సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సోమవారం ఉదయం 5:35 నిమిషాలకు సుప్రభాత సేవ, కలశపూజ, స్వస్తి పుణ్యాహవచనం, ఏకాదశరుద్రాభిషేకం, బిల్వార్చన, పుష్పార్చన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఉదయం 11:05 నిమిషాలకు భవానీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

తాండూరులో కూరగాయల ధరలు.. కిలోకు

టమాట	రూ.40	బీన్స్	రూ.40
ఆలుగడ్డ	రూ.20	బీర	రూ.40
దొండ	రూ.30	కాకర	రూ.30
క్యారెట్	రూ.60	వంకాయ	రూ.50
ఉల్లి	రూ.40	చిక్కుడు	రూ.40
పచ్చి మిర్చి	రూ.40	క్యాలీఫ్లవర్	రూ.30
క్యాబేజి	రూ.20	కీర	రూ.40
బెండ	రూ.30	క్యాప్సికం	రూ.40

తాండూరు విద్యార్థినులకు ప్రతిభ అవార్డులు



అవార్డు అందుకుంటున్న విద్యార్థిని

కరన్‌కోట్: అఖిల భారతా సగర మహాసభ మరియు సగర క్షత్రియ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన రవీంద్రభారతిలో ఆదివారం జరిగిన సభలో పట్టణానికి చెందిన అశోక్‌సాగర్ కూతురు ప్రీతి, మరో విద్యార్థిని ప్రియాంక ప్రతిభ అవార్డులు అందుకున్నారు. మహాసభ అధ్యక్షుడు ముత్యాల హరికృష్ణసాగర్ చేతుల మీదుగా పురస్కారాలు స్వీకరించారు. గత ఏడాది జరిగిన ఎస్ఎస్‌సీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చాటినందుకుగానూ వీరికి అవార్డులు ప్రదానం చేశారు.

ప్రజా సమస్యలపై పోరాటం

కరన్‌కోట్: టీఆర్ఎస్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని యువజన కాంగ్రెస్ తాండూరు మండల అధ్యక్షుడు బోయ అశోక్ అన్నారు. కరన్‌కోట్ గ్రామంలో ఆదివారం ఆయన యువజన కాంగ్రెస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహిచారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మండల పరిధిలోని ప్రజలు పలు సమస్యలతో సతమతవుతున్నారని తెలిపారు. వీటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషిచేస్తామని చెప్పారు. గ్రామ శివారులోని వాడుకపై బ్రిడ్జి నిర్మాణానికి పోరాడుతామన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్‌ను ప్రధాని చేసేందుకు యువజన కాంగ్రెస్ తరపున సైనికుల్లా పనిచేస్తామని వెల్లడించారు.



మన తాండూరు
సాక్షి వికారాబాద్
సోమవారం । ఆగస్టు । 21 । 2017

వెండితెర



నిన్నుకోరి: శ్రీనివాస: 11.00, 2.00, 6.00, 9.00
నేనేరాజు నేనేమంత్రి: శాంతిమహల్ 11.00, 2.00, 6.00, 9.00
ఫిదా: శ్రీలక్ష్మీమహల్ 11.30, 2.30, 6.30, 9.30
జయ జానకి నాయక: చంద్ర 11.00, 2.00, 6.00, 9.00

లోకల్ వాయిస్

పారిశుద్ధ్య సమస్య



ఎక్మాయి గ్రామంలో డ్రైనేజీ కాల్వలు పూర్తిగా మురుగుతో నిండిపోయాయి. దీంతో భరించలేని దుర్వాసన వస్తోంది. చినుకు పడితే రోడ్లన్నీ చిత్తడిగా మారుతున్నాయి. దీంతో దోమలు విజృంభించి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కనీసం వారం రోజులకు ఒకసారైనా మోరీలు తీస్తలేరు.

- దుశ్యంతిరెడ్డి, ఎక్మాయి

అదనపు బస్సులు వేయాలి



తాండూరు నుంచి నీళ్లపల్లికి అదనపు ఆర్టీసీ బస్సులు నడపాలి. ఉదయం, సాయంత్రం వేళల్లో తప్ప మధ్యాహ్నం సమయంలో బస్సులు లేక ప్రయాణికులు ప్రైవేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం జాతర సందర్భంగా ఎక్కువగా ఏకాంబరికి భక్తులు వస్తుంటారు. వీరికి ఇబ్బందులు కలగకుండా సర్వీసులు వేయాలి.

- పెంటప్ప, నీళ్లపల్లి

నాగసాన్‌పల్లి మార్గంలో వంతెన నిర్మించాలి

బంట్వారం(కోట్‌పల్లి): పంచాయతీరాజ్ రోడ్డుకు వంతెన (బ్రిడ్జి) లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్‌పల్లి మండలంలోని నాగసాన్‌పల్లి పీఆర్ రోడ్డు మధ్యలో పెద్దవాగు ఉంది. వర్షాలు కురిస్తే ఈ వాగు పొరుతుంది. వాగు దాటలేక గ్రామస్తులు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోవాల్సి వస్తోందని వాపోతున్నారు. పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజీవరావు స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేదంటే వర్షాకాలంలో కష్టాలు తప్పవని చెబుతున్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.



రోడ్లన్నీ అధ్వానం

క్యాద్గీరలో రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. వర్షం పడితే గ్రామంలోని ప్రధాన రహదారులు నడవడానికి వీల్లేకుండా తయారవుతున్నాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - బషీరాబాద్

రాజీవ్ సేవలు మరువలేనివి



తాండూరులో నివాళులర్పిస్తున్న నాయకులు



పెద్దేముల్‌లో రాజీవ్ జయంతి వేడుకలు



బషీరాబాద్‌లో యువజన కాంగ్రెస్ నేతల నివాళి

- ఆయన ఆశయ సాధనకు కృషిచేయాలి
- కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు
- దివంగత ప్రధానికి ఘన నివాళి

తాండూరు: దివంగత ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్‌గృహకల్పలోని ఆయన విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. పేద ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రతి ఒక్కరూ రాజీవ్ ఆశయ సాధనకు పాటు పడాలని పిలుపునిచ్చారు. సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు నరేష్‌మల్యాడ్, తాండూరు పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, నాయకులు సర్దార్‌ఖాన్, కోర్వార్ నగేష్, సీసీఐ రాములు, జనార్దన్‌రెడ్డి, బాబువారజాని, విఠల్‌సుగంధి, శౌకత్‌అలీ, సాబేర్, హేమంత్‌కుమార్, బశరత్‌అలీ, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్పర్సన్ నివాళి..

రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా తాండూరు మున్సిపల్ చైర్పర్సన్ సునీతసంపత్, డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, తాండూరు పట్టణ మాజీ అధ్యక్షులు శ్రీనివాసచారి, నాయకులు సంపత్‌కుమార్, నర్సింహులు, ఇర్ఫాన్ తదితరులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఆదర్శప్రాయుడు..

బషీరాబాద్: అతి పిన్న వయసులో భారత ప్రధానిగా సేవలందించిన రాజీవ్‌గాంధీ ఆదర్శప్రాయుడుగా నిలిచారని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పి.రాజవర్ధన్‌రెడ్డి కొనియాడారు. రాజీవ్ జయంతి సందర్భంగా ఆయనచిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. యువతలోని మేధాశక్తిని గుర్తించి దేశంలోని యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కును కల్పించారన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజవర్ధన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. జిల్లా అధికార ప్రతినిధి రాజరత్నం, ఎంపీటీసీ సభ్యుడు నరేష్ చౌహాన్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్‌ఖాలిద్, అనిల్‌గౌడ్, ప్రవీణ్, షాబీర్, రఘుపవార్, నర్సింహులు, భీమప్ప, లక్ష్మప్ప, ఫకీర్ అహ్మద్, రాఘవేందర్, జావిద్, వికాస్ చౌహాన్, శ్రీనివాస్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్: మండలంలో ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు అంబరయ్య, సాకలి రాములు, రియాజ్, సుభాష్, ఇస్మాయిల్ ఉన్నారు.

న్యూస్ బాక్స్

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

కరన్‌కోట్(తాండూరు): తాండూరులోని ఆర్యవైశ్యకల్యాణ మండపంలో ఆదివారం బీజేపీ పట్టణశాఖ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. పార్టీ బలోపేతం, సంస్థాగతంగా తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించారు. ప్రభుత్వ వైఫలాలను ఎండగడుతూ ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై పలు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్యాట బాల్‌రెడ్డి, నాగారం నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి య.రమేష్, పాండుగౌడ్, పట్టణ అధ్యక్షుడు బంటారం బద్రేశ్వర్, కార్యదర్శి బాల్‌రాజ్ ఉన్నారు.

వైభవంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం



శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల అలంకరణ

బంట్వారం(కోట్‌పల్లి): శ్రావణమాసం చివరి రోజు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. కోట్‌పల్లిలోని శివాలయంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం, వినాయక, లక్ష్మీ, గౌరి పూజలతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. స్థానిక భజన మండలి వారు శివనామ స్మరణతో తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అనంతగిరి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. ఈమేరకు పీఆర్‌టీయూ మండల సర్వ సభ్య సమావేశాన్ని వికారాబాద్‌లోని క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్ పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు..

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షులుగా బాబ్యా నాయక్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సువర్ణ, కార్యదర్శిగా అపర్ణ ఎన్నికయ్యారు.





అనంతగిరి: వికారాబాద్ పట్టణానికి సమీపంలోని అనంతగిరిగుట్టలో మొక్కలు నాటేందుకు జేసీబీ సహాయంలో ఆదివారం గుంతలు తీశారు. గుంతలు తీయడాన్ని ఎంపీడీఓ సత్తయ్య, ఉపాధి హామీ సిబ్బంది పరిశీలించారు. సోమవారం అటవీ శాఖ పీసీసీఎఫ్ ప్రశాంత్‌కుమార్ ఝూతో పలువురు ఫారెస్టు అధికారులు రానున్నట్లు తెలిపారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 94920 28209

ప్రాణాలు పోతున్నా పట్టవా?



చిట్టిగిద్ద రైల్వేస్టేషన్ రోడ్డు పక్కన కంచెలేకుండా..



ఎక్‌మామిడి ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్క పొదల్లో ..



మండల కేంద్రంలో కంచెలేని ట్రాన్స్‌ఫార్మర్

నవాబుపేట: మండలంలోని వివిధ ప్రాం తాల్లోని ట్రాన్స్‌ఫార్మర్లకు కంచెలేక ప్రమా దాలు జరుగుతున్నాయి. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, ప్రజాప్రతినిధుల పట్టింపు లేని తనంతో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద మూగజీవాలు ప్రాణాలు వదులుతున్నాయి. రోడ్డు పక్కల ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పా టు చేయండి మహప్రభో అని మొత్తుకున్నా వారికి పట్టడంలేదు. మండలంలో ని ఎక్‌మామిడి, ఎల్లకొండ, చిట్టిగిద్దస్టేషన్, నవాబుపేట, మాదిరెడ్డిపల్లి గ్రామాల వద్ద ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రోడ్లకు అతి దగ్గరలో ట్రాన్స్‌ఫార్మర్లు ఉన్నాయి. ఈ రోడ్లపై నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్డు పక్కనే కంచె లేకుండా ఉండడంతో ఎప్పుడు, ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనని ప్రయాణికులు భయాందోళనలు చెందుతున్నారు. పశువులు వాటికి తగిలి మత్యువాత పడుతున్నాయి. గతేడాది ఎల్లకొం డ, మమ్మదాన్‌పల్లి గ్రామాల్లో మూడు ఎ డ్లు ట్రాన్స్‌ఫార్మర్లకు తగిలి ప్రాణాలు కోల్పోయాయి. అయినా అధికారులు మా త్రం స్పందించడంలేదు. కనీసం ఆ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె కూడా ఏర్పాటుచేయడంలేదని స్థానికులు మండిపడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన ట్రా న్స్‌ఫార్మర్లకు కంచె ఏర్పాటు చేయాలని కో రుతున్నారు. ఈ విషయమై విద్యుత్ ఏఈ శ్రీనివాస్‌రెడ్డిని వివరణ కోరగా రోడ్డుకు అతిసమీపంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు త్వ ర లోనే కంచెలు ఏర్పాటు చేస్తామన్నారు.

న్యూస్ బాక్స్

ఓపెన్ స్కూల్ పరీక్షలకు 380 మంది హాజరు



తుమ్మలపల్లిలో పరీక్ష రాస్తున్న వయోజనులు

వికారాబాద్: మర్పల్లి మండలంలోని ఆయా గ్రా మాల్లో సాక్షర భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఐఓసీ పరీక్షలకు 380 మంది వయోజనులు హాజరైన ట్లు మండల కో ఆర్డినేటర్ రాజు తె లిపారు. ఇందులో పురుషులు 119, స్త్రీలు 261 మంది ఉన్నారన్నారు. వయోజనలకు అందుబాటులో ఉం డేలా అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీల్లో పరీక్షా కేంద్రా లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వయోజనుల సామర్థ్యాలను తెలుసుకునేందుకు ఈ పరీక్ష ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్ అందజేయనున్నామన్నారు.



మర్పల్లిలో పరీక్ష రాస్తున్న మహిళలు

విత్తన బంతుల తయారీలో విద్యార్థులు నిమగ్నం



విత్తన బంతులు తయారు చేస్తున్న విద్యార్థులు



విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులు

బంట్వారం: ఆదివారం సెలవు దినమైనప్పటికీ విద్యార్థులు విత్తన బంతుల తయారీలో నిమగ్నమయ్యారు. మండలంలోని తొర్మామిడి జెడ్పీహెచ్‌ఎస్ ఉర్దూ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం సీడ్ బాల్స్ తయారు చేసి అధికారుల నుంచి అభినందనలు పొందారు. హరితహారంలో భాగంగా దాదాపు 20 రకాల అటవీ విత్తనాలతో విద్యార్థులు సీడ్ బాల్స్ తయారుచేశారు. ఒక్కో బంతిలో ఒక్కోరకం విత్తనం పెట్టారు. ఇలా దాదాపు వందలాది బంతులను తయారు చేశారు. విద్యార్థులు పెద్ద ఎత్తున విత్తన బంతులు తయారు చేయడంపై సర్పంచ్ మొగులయ్య, ఎంపీడీఓ జరణప్ప, ఎంఈఓ చంద్రప్ప సంతృప్తి వ్యక్తం చేశారు. తయారు చేసిన విత్తన బంతులను అడవిలోకి తీసుకు వెళ్లి విసిరేస్తామని విద్యార్థులు తెలిపారు.

రుబెల్లా వ్యాక్సిన్ తప్పక వేయాలి



వికారాబాద్ అర్బన్: రుబెల్లా వ్యాక్సిన్‌ను విద్యార్థులకు తప్పకుండా వేయాలని ఎస్‌ఎంసీ చైర్మన్ల సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ పాండు తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ఈ వ్యాక్సిన్ వేశారని, ప్రైవేటులోనూ వేయాలన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమన్యాలు ఇప్పటికే వైద్యశాఖ అధికారులకు విద్యార్థుల సమాచారాన్ని అందించారన్నారు. కార్యక్రమం ప్రారంభమై ఐదు రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రైవేటు పాఠశాలల్లో రుబెల్లా వ్యాక్సిన్ వేయడం లేదన్నారు. అధికారులు చెప్పిన ప్రకారం వ్యాక్సిన్ వేయడానికి ఇక రెండు రోజుల సమయమే ఉంది. వికారాబాద్‌లో, ఆయా గ్రామాల్లో 30 ప్రైవేటు పాఠశాలల్లో 8వేల మంది విద్యార్థులు ఉన్నారన్నారు. వ్యాక్సిన్ వేయకుంటే వారు నష్టపోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో రుబెల్లా వ్యాక్సిన్ వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

లోకల్ వాయిస్

బీసీ కార్పొరేషన్ రుణాలివ్వండి



నవాబుపేట: రెండేళ్లుగా బీసీ కార్పొరేషన్ రుణాలివ్వడం లేదు. మండలంలో 2015–16లో 26 యూనిట్లు మంజూరయ్యాయి. కానీ ఇంతవరకు వాటికి ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వలేదు. అప్పటి నుంచి మళ్లీ రుణాలు రావడం లేదు. ప్రభుత్వం స్పందించి తక్షణమే రుణాలు మంజూరు చేయాలి.

- మాణయ్య, మార్కెట్ డైరెక్టర్, నవాబుపేట

ఏళ్లు గడిచినా మారని పరిస్థితి



నవాబుపేట: మండల పరిధిలోని యావాపూర్‌లో పదేళ్ల కిందట రూ.12 లక్షలు ఖర్చు చేసి వాటర్ ట్యాంకు నిర్మించారు. కానీ దాన్ని ఇప్పటి వరకూ ప్రారంభించలేదు. ఇంతవరకు అందులోకి నీళ్ల వదిలి, గ్రామంలో నీటిని సరఫరా చేసిన పాపానపోలేదు. దీంతో స్థానిక బోరు వద్దకు వెళ్లి నీళ్ల తెచ్చుకుంటున్నారు. ఏళ్ల గడుస్తున్నా పరిస్థితి మారడంలేదు. ట్యాంకు పగిలిపోయే ప్రమాదం ఏర్పడుతుంది.

- నర్సింహులు, యావాపూర్, నవాబుపేట

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



జయ జానకీ నాయక:
సినీమాక్స్ (వికారాబాద్)
11.00, 2.00, 6.00, 9.00
శ్రీలక్ష్మీమహల్ (తాండూరు)
11.30, 2.30, 6.30, 9.30
నేనే రాజు నేనే మంత్రి:
ఏషియన్ శైలజ : వికారాబాద్)
11.15, 2.15, 6.15, 9.15
శాంత్‌మహల్
11.00, 2.00, 6.00, 9.00

నాగసాన్‌పల్లికి వంతెన నిర్మించాలి



బంట్వారం(కోట్‌పల్లి): పంచాయతీరాజ్ రోడ్డుకు వంతెన (బ్రిడ్జి) లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కోట్‌పల్లి మండలంలోని నాగసాన్‌పల్లి పీఆర్ రోడ్డు మధ్యలో పెద్దవాగు ఉంది. వర్షాలు కురిస్తే ఈ వాగు పారుతుంది. వాగు దాటలేక గ్రామస్తులు ఎక్కడి వారు అక్కడే నిలిచిపోవాల్సి వస్తోందని వాపోతున్నారు. పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే సంజీవరావు స్పందించి వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ట్రాఫిక్ సమస్య జఠిలం

- భారీ వాహనాల రాకతో ట్రాఫిక్ ఇబ్బందులు
- హెవీ వెయిట్ వాహనాలు వచ్చే రోడ్లన్నీ గుంతలే
- గృహకల్ప రోడ్డు బాగుచేస్తేగానీ తీరనిసమస్య



బీజేఆర్ చౌరస్తాలో వెళ్తున్న లారీ



రైల్వేగేటు వద్ద గుంతలుగా మారిన రోడ్డు

వికారాబాద్ అర్బన్: వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత వాహనాల రాక భారీగా పెరిగింది. ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. ఈ సమస్య ఇలా ఉండగానే తాండూరు నుంచి భారీ వాహనాలు, హేవీ వెయిట్ వాహనాలు నేరుగా పట్టణంలోకి వస్తుండడంతో సమస్య మరింత తీవ్రమైంది. తాండూరు నుంచి నాపరాతి, సుద్ద, సిమెంట్ లారీలు రోజుకు వందల కొద్ది హైదరాబాద్, సంగారెడ్డికి వెళ్తుంటాయి. తాండూరు నుంచి వచ్చే హేవీ వెయిట్ వాహనాలన్ని ధారూరు మండలం కేరెళ్లి గ్రామం వద్ద నుంచి మళ్లీ బుగ్గరామేశ్వరం మీదుగా మున్సిపల్ పరిధిలోని అనంతగిరిపల్లిలో కలుస్తాయి. అక్కడి నుంచి నేరుగా రాజీవ్ గృహకల్ప, రామయ్యగూడ మీదుగా వికారాబాద్‌లోని బీజేఆర్ చౌరస్తాకు చేరుకుని అక్కడి నుంచి హైదరాబాద్, సంగారెడ్డి వైపు మళ్లి పోతుంటాయి. మూడేళ్లుగా పట్టణంలో వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో భారీ, హెవీ వెయిట్ వాహనాలను పోలీసులు దారి మళ్లిస్తున్నారు. రాజీవ్ గృహకల్ప పక్కనుంచి రిక్షా కాలనీ మీదుగా వికారాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తాకు వాహనాలు చేరుకునేలా చర్య లు తీసుకున్నారు. గృహకల్ప వద్ద ఓ చెక్ పోస్టును ఏర్పాటు చేసి వాహనాలను పట్టణంలోకి రాకుండా దారిమళ్లించారు. రో డ్డు నిర్మాణం పనులు ముందుకు సాగకపోవడంతో ట్రాఫిక్ సమస్య మొదటికొచ్చింది.

నిర్మాణంలో జాప్యంతో ఇబ్బందులు

రాజీవ్ గృహకల్ప నుంచి రిక్షా కాలనీ వరకు సుమారు రెండు కిలోమీటర్లు ఉన్న రోడ్డు కొద్ది దూరం మట్టి, కొంత బీటీ రోడ్డు ఉండేది. దీంతో నూతనంగా రోడ్డు నిర్మాణానికి ఆర్అండ్‌బీ అధికారులు ప్రతిపాదనలు తయారుచేశారు. సుమారు రూ.2 కోట్లతో రోడ్డు నిర్మాణంతో పాటు మధ్యలో ఓ కల్వర్టు నిర్మించేందుకు ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. సంబంధిత కాంట్రాక్టర్ ఉన్న రోడ్డను తవ్వేయడంతో పాటు, కల్వర్టును నిర్మించేందుకు నడి రోడ్డులో గుంతను తీశాడు. ఈ పనులు జరిగి సుమారు 8నెలలు కావస్తోంది. ఇప్పటి వరకు రోడ్డు, కల్వర్టు నిర్మాణ పనులు ముందుకు సాగడంలేదు. ఈ రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో భారీ, హెవీ వెయిట్ వాహనాలు ఎప్పటిలాగే రామయ్యగూడ మీదుగా పట్టణంలోని బీజేఆర్ చౌరస్తాకు వస్తున్నాయి.

గుంతలుగా మారిన రోడ్డు

రోజుకు వంద వాహనాలు వస్తుండటంతో సింగల్ రోడ్డుగా ఉన్న రామయ్యగూడ రోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయి. హెవీ వెయిట్ వాహనాలు వస్తుండడంతో రోడ్డు ఎక్కడికక్కడ గుంతలు పడుతోంది. రామయ్యగూడ సమీపంలోని రైల్వేట్రాక్ వద్ద అడుగడుగునా గుంతలు ఏర్పడ్డాయి. అనేక మంది వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రాజీవ్ గృహకల్ప నుంచి రిక్షా కాలనీకి వెళ్లే రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని వాహనదారులు, పట్టణప్రజలు కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మోమిన్‌పేట: పండ్లు పంచుతున్న నాయకులు

అనంతగిరి: స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఆదివారం వికారాబాద్ పట్టణంలోని యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుభాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మతీన్, కిశోర్‌కుమార్, బందయ్య, వెంకట్‌రెడ్డి, విజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోమిన్‌పేటలో..

మోమిన్‌పేట: దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని మండల కేంద్రంలోని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీచేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవాలను కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశానికి పరిచయం చేసింది ఆయనే అన్నారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట ఉప సర్పంచ్ నర్సింహులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శుభాష్‌గౌడ్, వెంకట్, బాబు, యూత్ కాంగ్రెస్ నాయకులు శోభన్, ఎరాజ్, హమీద్, గాయజ్, బాబా, అస్లాం, రవి తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

Zone Guide

వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కల్యాణం



శివాలయంలో పార్వతీ పరమేశ్వరుల అలంకరణ

బంట్వారం(కోట్‌పల్లి): శ్రావణమాసం చివరి రోజు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం వైభవంగా జరిగింది. కోట్‌పల్లిలోని శివాలయంలో వీరశైవ సమాజం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి రుద్రాభిషేకం, వినాయక, లక్ష్మీ, గౌరి పూజలతో పాటు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. స్థానిక భజన మండలి వారు శివనామ స్మరణతో తమ భక్తిని చాటుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



కల్యాణంలో పాల్గొన్న భక్తులు

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

అనంతగిరి: సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. ఈమేరకు పీఆర్‌టీయూ మండల సర్వ సభ్య సమావేశాన్ని వికారాబాద్‌లోని క్లబ్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు ముత్తాహార్ షరీఫ్, ఎంపీడీఓ సత్తయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు నారాయణరెడ్డి, దత్తాత్రేయ రావు, ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా నర్సింహులు

మండల అధ్యక్షుడిగా కడియాల చంద్రశేఖర్ ఐదోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పి.నర్సింహులు, అసోసియేట్ అధ్యక్షులుగా బాబ్యా నాయక్, ఆసిఫ్, ఉపాధ్యక్షుడిగా సంపత్‌కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సువర్ణ, కార్యదర్శిగా అపర్ణ ఎన్నికయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ